Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక : 328 | పేజీలు 8 | వెల : 5 | ఆదివారం 04 మే 2025

ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజి |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## అమరావతి పునర్నిర్మాణం ఓ పెద్ద మైలురాయి

రాజధాని రావడం వైకాపాకు ఇష్టం లేదు

ఇప్పటికైన ప్రజలకు క్షమాపణ చెబితే మేలు

మీడియా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి

రాజధాని పునఃప్రారంభ పనులు గొప్పగా మొదలయ్యా యన్నారు.. అమరావతిపై విషం చిమ్మిన స్వార్థపరులు ఇప్పటికైనా పశ్చాత్తాపం వ్యక్తం చేయాలని సూచించారు..

2లో..

# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి



అమరావతి: కూటమి పాలనలో రైతుల నుంచి పంటలను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి.. 24 గంటల్లో చెల్లింపులు చేస్తోందని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పండించిన పంటకు మార్కెట్‌లో ధర తక్కువ ఉన్నా.. ఎక్కువకు కొనుగోలు చేస్తున్నామన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మినుములకు మార్కెట్ ధర రూ.6,300 ఉండగా.. రూ. 7,400 చొప్పున 18.02 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని అన్నారు.కందుల ధర రూ.6,500కు పడిపోయినా.. రూ.7,550 చొప్పున 55 వేల మెట్రిక్ టన్నులు కొన్నామన్నారు. సీసీఐ ద్వారా రూ.1400 కోట్ల విలువైన పత్తిని కొనుగోలు చేసి ఆ రైతులను ఆదుకున్నామని చెప్పారు. పొగాకు బోర్డుతో సంప్రదించి.. 20 కి.మీ మేర రవాణా ఖర్చులు భరించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ.3 వేల కోట్ల ధర స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో చెప్పిన వైకాపా... గతంలో కేవలం రూ.1,525 కోట్లే ఖర్చు చేసిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తోందని స్పష్టం చేశారు. జగన్ ఒకసారి ప్యాలెస్ నుంచి బయటికి వచ్చి నిజానిజాలు తెలుసుకోవాలని హితవు పలికారు.

**కూటమి పాలనలో రైతుల నుంచి పంటలను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి.. 24 గంటల్లో చెల్లింపులు చేస్తోందని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.**



2లో..

## మద్దతు ధరలు లేక రోడ్డెక్కుతున్న అన్నదాతలు

రైతుల ఆందోళనలను పట్టించుకోని చంద్రబాబు

ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ విమర్శలు

పెట్టిన పెట్టు-బడులూ రాక రైతులు అప్పల ఊబిలోకి కూరుకు పోతున్నారు.. మీరు, మీ మంత్రులు, అధికార యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తి కూడా చూడకపోవడం ధర్మమేనా?



2లో..

## రేషన్‌కార్డుదారులకు శుభవార్త

కెవైసీ గడవు జూన్ 30 వరకు పొడిగింపు



## బుగ్గమఠం భూముల సర్వే

2లో..

# మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం



దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం

దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం

మరోఆరు ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ

అంగోలా అధ్యక్షుడి పర్యనటతో

సంయుక్త మీడియాసమావేశం

2లో..

# 42సార్లు ఢిల్లీ వెళ్లినా ఏం లాభం

ఉపాధి కూలీల పనిదినాలు తగ్గినా పట్టింపేది

సిఎం రేవంత్‌పై హరీశ్‌రావు విమర్శలు

తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటు-ందని హరీష్‌రావు మండిపడ్డారు.



2లో..



## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

కులగణన అంతా తప్పుల తడక వ్యవహారం

మండిపడ్డ ఎంపి డికె అరుణ

బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు.

2లో..

# పాక్‌పై భారత్ మరో ఆర్థిక దాడి

**దిగుమతులపై పూర్తి నిషేధం విధింపు**



న్యూఢిల్లీ:దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని, పాకిస్థాన్‌పై ఆర్థికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత ప్రభుత్వం పాక్ దిగుమతులపై నిషేధం విధించింది. ఈ నిషేధం విదేశీ వాణిజ్య విధానం 2023లో భాగంగా కొత్త నిబంధనగా చేర్చబడింది. దీనిలో భాగంగా, పాకిస్థాన్ నుంచి ఉత్పత్తులు దిగుమతి చేసుకునే లైసెన్సులను రద్దు చేయడం, ఎలాంటి సరుకుల ప్రవేశానికి అనుమతి ఇవ్వకపోవడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ నిషేధంతో పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. భారత ప్రభుత్వం ఈ చర్యను అంతర్జాతీయ వేదికలపై కూడా న్యాయబద్ధంగా నిలబెట్టే ప్రయత్నం చేయనుంది. ఉగ్రవాదంపై పోరులో ఇది ఒకటని తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ సంబంధాలు మరింత దిగజారాయి. ఈ క్రమంలోనే భారత ప్రభుత్వం పాకిస్థాన్ నుంచి అన్ని రకాల దిగుమతులపై నిషేధం విధించింది. జాతీయ భద్రత, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిషేధం వెంటనే అమలులోకి వచ్చింది. రవాణాలో ఉన్న వస్తువులతో సహా పాకిస్థాన్ నుంచి వచ్చే లేదా ఆ దేశం నుంచి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులపై వర్తిస్తుంది.ఈ క్రమంలో పాకిస్థాన్ లో లేదా అక్కడి నుంచి ఎగుమతి చేయబడిన అన్ని వస్తువుల దిగుమతి లేదా రవాణా అన్నీ కూడా వెంటనే నిషేధించబ డతా యి. ఈ నిషేధానికి మినహాయింపు కోసం భారత ప్రభుత్వం ముందస్తు అనుమతి అవసరమని వాణిజ్య మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది.

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడితో దాయాదితో అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న భాతర్ ఇలా మరో గట్టి షాకిచ్చింది. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది.పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్నిరకాలా వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా సరే పాక్ నుంచి ఎలాంటి వస్తువులను అనుమతించబోం. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే.. భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. భారత్-పాకిస్థాన్ మధ్య వాణిజ్యానికి ఉన్న ఏకైక రవాణా మార్గం అటారీ-వాఘా సరిహద్దు. ఇప్పటికే దాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. ఇక,

2019లో పుల్వామా దాడి తర్వాత నుంచి దాయాది నుంచి మనం చాలావరకు దిగుమతులు తగ్గించుకున్నాం. పాక్ ఉత్పత్తులపై కేంద్రం 200శాతం సుంకం విధించింది.



2లో..

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

అవినీతికి చోటు లేకుండా కఠిన చర్యలు

పేదలకే ఇళ్లు దక్కేలా చూసే బాధ్యత మీదే

యువ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి సూచన

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

హైదరాబాద్: పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు- అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందరభంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సక్సెస్ కావాలంటే యువ ఇంజినీర్ల పాత్ర కీలకమన్నారు. ఇందిరమ్మ ఇండ్లకోసం శిక్షణ పూర్తిచేసుకున్న 390 మందియువ అసిస్టెంట్ ఇంజనీర్లంతా ఇందుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలా? ఇతర పార్టీలా అన్ని పార్టీల వారికి.. అర్హులైన పేదలకే ఇండ్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందాలంటే అది పేద కుటుంబాల నుంచి వచ్చిన యువ ఇంజనీర్లకే తెలుసన్నారు. ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దని హెచ్చరించారు. 600 చదరపు మీటర్లు లోపే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని.. ఎక్కు జాగలో ఇళ్లు కడితే తర్వాత వచ్చే డబ్బులు ఇవ్వబోమన్నారు.

మొత్తం నాలుగు దశల్లో నిధులు విడుదల అవుతుందన్నారు పొంగులేటి. గ్రౌండ్ లెవల్ లో ప్రతి ఇంటిని పరిశీలించే బాధ్యత యువ ఇంజనీర్లదేనన్నారు. ప్రతి సోమవారం అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిధులు రిలీజ్ చేస్తామన్నారు. డబ్బులు రిలీజ్ చేశాక ప్రతి ఇంటిని పరిశీలిస్తామని చెప్పారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

మహబూబ్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ..ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు కులగణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు. ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమి-టె-షన్‌కి వెళ్తున్నామని అన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు-కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక పేద కుటు-ంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలతో పాటు-గా ఎంపీలకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కోటాను కల్పించాలని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు.

## 42సార్లు ఢిల్లీ వెళ్లినా ఏం లాభం

హైదరాబాద్:ఉపాధి హామీ పనిదినాలు 2024-25 సంవత్సరానికి 12.22 కోట్ల నుంచి 6.5 కోట్లకు తగ్గాయని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 42 సార్లు దిల్లీ వెళ్లినా ఉపాధి పనిదినాలు సగం తగ్గాయని విమర్శించారు. విషయం తెలిసినా కాంగ్రెస్, భాజపా ఎంపీలు మౌనంగా ఉన్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు 4 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే కూలీల పనిదినాలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా.. తెలంగాణకు సాధించింది ఏం లేదని హరీష్‌రావు విమర్శించారు. ఈ మేరకు శనివారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటు-ందని హరీష్‌రావు మండిపడ్డారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీష్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా నరేగా పనిదినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024-25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని హరీష్‌రావు కోరారు.

## పత్తి కొనుగోళ్లలో రూ.3వేల కోట్ల కుంభకోణం

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణ**

హైదరాబాద్:పత్తి కొనుగోళ్లలో రూ.3వేల కోట్ల కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. పత్తి కొనుగోళ్ల కుంభకోణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హస్తం ఉందని విమర్శించారు. రైతులు క్వింటాకు రూ.2వేలు నష్టపోయారని అన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం నాడు మీడియాతో సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. రైతు దగ్గర క్వింటాల్ పత్తిని రూ.5వేలకు కొనుగోలు చేసి... బ్రోకర్లు రూ.7 వేలకు పైగా దండుకున్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు.పత్తి కొనుగోళ్ల వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. సీసీఐ, మార్కెటింగ్ అధికారులు పత్తి రైతులను మోసం చేశారని ఆరోపించారు. పత్తి కొనుగోళ్లను సీసీఐ ఆలస్యం చేయటంతోనే.. రైతులు నష్టపోయారని చెప్పారు. కేవలం 20శాతం మంది

రైతులే సీసీఐకు పంటను అమ్ముకున్నారని అన్నారు. మిగిలిన పంటను కాంగ్రెస్ నేతలు సిండికేట్‌గా ఏర్పడి.. సీసీఐకు అమ్ముకున్నారని ఆరోపణలు చేశారు. దీపావళి సందర్భంగా.. హైదరాబాద్‌లోని ఓ హోటల్లో సీసీఐ అధికారులు, ట్రేడర్ల మధ్య జరిగిన రహస్య సమావేశంలో ఈ కుంభకోణానికి బీజం పడిందని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణలు చేశారు.

# మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం



న్యూఢిల్లీ: మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోదీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతున్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రదాని తెలిపారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం అని మోదీ పునరుద్ఘాటించారు. ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా అని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టు-ముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కో రాక సందర్భంగా ఆయనతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్య్రం కోసం పోరాడుతున్నపుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ -ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాం.. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచామని అన్నారు.

# అమరావతి పునర్నిర్మాణం ఓ పెద్ద మైలురాయి




విజయవాడ:ఏపీ రాజధాని అమరావతి అంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కడుపు మంట అంటూ మంత్రి కొలుసు పార్థసారథి ఫైర్ అయ్యారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన.. అమరావతి రీలాంచ్ కార్యక్రమంపై స్పందిస్తూ.. రాజధాని పునఃప్రారంభ పనులు గొప్పగా మొదలయ్యా యన్నారు.. అమరావతిపై విషం చిమ్మిన స్వార్థపరులు ఇప్పటికైనా పశ్చాత్తాపం వ్యక్తం చేయాలని సూచించారు.. అలా చేస్తే.. తెలుగు ప్రజలు క్షమించక పోయినా.. దేవుడు వారిని క్షమిస్తారని వ్యాఖ్యానించారు.. ఇక, అమరావతి రీలాంచ్ సభకు వచ్చేందుకు వాహనాలు సరిపోక వేలమంది గ్రామాల్లో ఉండిపోయారని తెలిపారు.. సభలో సీఎం చంద్రబాబు నాయుడు పనితీరుపై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంపై ఆయనకు ఉన్న కమిట్‌మెంట్‌ను తెలియజేస్తాయన్నారు పార్థసారథి.. అమరావతి శక్తిని సాక్ష్యాత్తు ప్రధాని మోడీ గుర్తించి కీర్తించారు.. అమరావతి దేవతల రాజధాని అని మోడీ పేర్కొన్నారని గుర్తుచేశారు.. కానీ, అమరావతి భ్రమరావతి అని గత పాలకులు వ్యాఖ్యానించారని మండిపడ్డారు.. గత పాలకులు అమరావతి ప్రాధాన్యతను అవసరాన్ని ఇప్పటి-కై-నా గుర్తించాలని సూచించారు.. ఇక, అమరావతి సభ సమయంలో అగ్ని ప్రమాదం వెనుక ఎవరైనా ఉంటే దానిపై పోలీసులు విచారణలో గుర్తిస్తారని తెలిపారు. అమరావతిని రాజధానిగా రాష్ట్ర ప్రజలు గుర్తించారు.. వైసీపీ గుర్తించాల్సిన అవసరం లేదు.

. గుర్తించాలానే ఆలోచన విధానం వారికి లేదన్నారు.

. అమరావతి అంటే వైసీపీకి కడుపు మంట అంటూ ఫైర్ అయ్యారకు.. మరోవైపు.. అమరావతికి చట్ట బద్ధత కల్పించే అంశంపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటు-ందని తెలిపారు మంత్రి కొలుసు పార్థసారథి..

## రేషన్‌కార్డుదారులకు శుభవార్త

**కెవైసీ గడువు జూన్ 30 వరకు పొడిగింపు**

అమరావతి:ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ పక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది. అయితే ఏప్రిల్ 30 తేదీ దాటినప్పటికీ కొందరు ఈ కేవైసీ పక్రియను పూర్తి చేయలేదు. ఈ క్రమంలో కేవైసీనీ చేసుకునేందుకు గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు- రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ పక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు.

చాలా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడ్డారు. దీంతో రేషన్ డీలర్లపైనే ఆధారపడాల్సి వచ్చింది. కానీ ఈకేవైసీ చేసేందుకు కొందరు రేషన్ డీలర్లు డబ్బులు డిమాండ్ చేసినట్లు-తెలుస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూన్ 30 లోపు ఈ కేవైసీని దగ్గరలోని రేషన్ డీలర్ల వద్ద లేదా ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# మద్య నియంత్రణతోనే నేరాలకు అడ్డుకట్ట!

భారీగా మద్యం అమ్మకాలు సాగాలన్నదే ప్రభుత్వాల లక్ష్యంగా ఉంది. మద్యంతో ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ప్రభుత్వాలు గమనించడం లేదు. మద్యం ఆదాయంతో కిలో రూపాయి బియ్యం, పెన్షన్లు ఇవ్వడానికి, ఉచి పథకాలకు ప్రభుత్వాలు అలవాటు పడ్డాయి. అందుకే మద్యనిషేధాన్ని అమలు చేయడం లేదు. తాగి చచ్చినా ఫర్వాలేదు... మద్యం అమ్మకాలు సాగాలి.. ఆదాయం పెరగాలన్న ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలు ఇందుకు భిన్నంగా లేవు. నిజానికి ఉచిత పథకాలు ఆపితే మద్యం అమ్మకాల వైపుచూడాల్సి రాదు. తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలపై అదుపు లేకుండా పోతోంది. మద్యం ధరలు పెంచినా అమ్మకాలు ఆగడం లేదు. మద్యం ప్రధాన ఆదాయ వనరు కావడంతో తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలపై అజమాయిషీ లేకుండా పోతోంది. బ్రాండ్ ఏదైనా డబ్బులు తెచ్చి పెడుతోంది. మద్యం, గంజాయి వంటివి అందుబాటులో ఉండడంతో జులాయిలు అకృత్యాలకు తెగబడుతున్నారు. మత్తులో ఉన్న వారిలో దూకుడు స్వభావం, విపరీత ధోరణి ఉంటుంది. ఇదే నేరాలకు దారి తీస్తోంది.విపరీత ప్రవర్తన, సమాజంపై ద్వేష భావం ఉండేవారికి మద్యం మత్తు తోడైతే అది తీవ్రమైన నేరాలకు కారణమవుతుంది. అందువల్ల మద్యం,గంజాయి లభ్యం కాకుండా అరికట్టే మార్గాలు ఆలోచించాలి. అకృత్యాల కట్టడికి ఏం చేయాలన్నది చర్చించాలి. మహిళలపై లైంగిక నేరాలు, అత్యాచారాలకు పాల్పడు తున్న వారిలో మద్యం మత్తులో ఉన్నవారెందరన్నది గణాంకాలు తీయాలి. అలాగే ఎక్కడపడితే అక్కడ మద్యం లభిస్తోంది. దీనికి తోడు గంజాయి లభ్యత కూడా పెరిగింది. చెడు సావాసాలతో మత్తులో మునిగి నేరాలకు పాల్పడుతున్నారు. దీనికంతటకీ నిరుద్యోగం, పనులు లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఇవన్నీ అరికట్టేందుకు ఏం చూయాలో ఆలోచించి ముందుకు కదిలితేనే నేరాలను అరికట్టగలం. ఇటీవల గంజాయి కూడా విపరీతంగా పట్టుబడుతోంది. ఎంతగా స్వాధీనం చేసుకున్నా రవాణా ఆగడం లేదు. దీనికి కారణం మార్కెట్లో డిమాండ్ కారణంగా గంజాయి పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎపితో పోలిస్తే తెలంగాణలో మద్యం అమ్మకాలు పెరిగాయి. మద్యం అమ్మకాలతో పాటు నేరాలు, ఘోరాలు కూడా పెరుగుతున్నాయి. మద్యం మత్తులోనే నేరాలు జరుగుతున్నట్లు పోలీసులు కూడా అంగీకరిస్తున్నారు. అత్యాచారలు, దొంగతనాలు, కిడ్నాప్‌లు ఇలా అనేక రకాలైన నేరాలకు మద్యం కారణం అవుతోంది. సంపూర్ణ మద్యనిషేధం విధిస్తామని అధికారంలోకి వచ్చినప్పుడు నాటి సిఎం జగన్ హామీ ఇచ్చి డొల్ల కంపెనీల బ్రాండ్లతో వేలకోట్లు సంపాదించారు. మద్యం కుంభకోణంపై ఇప్పుడు సిట్ విచారణ సాగుతోంది. మద్యం అమ్మకాలు లేకపోతే ప్రభుత్వం నడిచే పరిస్థితిలో లేదు. దీంతో మద్యం అమ్మకాలను బాహాటంగానే ప్రోత్సహిస్తున్నారు. ఇష్టం వచ్చిన బ్రాండ్లతో అమ్మకాలు చేసి ఖజానా నింపుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడా..ఇక్కడా అన్న తేడా లేకుండా నేరాలు పెరుగుతున్నాయి. అంతెందుకు పార్టీ కార్యకర్తలకు మందు లేనిదే కాలు బయట పెట్టడం లేదు. పార్టీ ఏదైనా.. కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనాల్లో మద్యంతోపాటు ముక్క లేనిదే కదలడం లేదు. అత్యాచార ఘటనల్లో అనేకం కేవలం మద్యం కారణంగానే జరిగినట్లుగా గుర్తించారు. రేపిస్టులకు కఠిన శిక్షలు పడితే ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవు. ప్రభుత్వం తాము కఠినంగా ఉన్నామని అనుకుంటే సరిపోదు. కఠినంగా ఉంటున్నారన్న సందేశం ప్రజల్లోకి వెళ్లగలిగేలా చేయాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు జరగవు. అలా చేయాలనుకున్న వారు కూడా జంకుతారు.అక్రమాలు, అకృత్యాలపై ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉండడం వల్లనే దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. అవి ఒక్క ఎపిలోనే జరుగు తున్నాయని చెప్పడానికి లేదు. తెలంగాణతో పాటు ఘనత వహించిన యూపిలో కూడా జరుగుతూనే ఉన్నాయి. గొప్పలుచెప్పుకుంటున్న కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న కేరళలోనూ జరుగుతున్నాయి. రాక్షసులకు ప్రాంతం ఏదన్నది ముఖ్యం కాదు. రాక్షస ప్రవృత్తి ఉన్నవారు ప్రపంచమంతా నిండి ఉన్నారు. అలాంటి వారికి మద్యం తోడవుతోంది. వారికి కఠిన శిక్షలు అమలు చేయాల్సి ఉంది. ఏదైనా అరాచక సంఘటన జరిగినప్పుడు ఉమ్మడిగా ఎలా ముందుకు వెళ్లాలన్న ఆలోచనచేయాలి. ఇకపోతే ఇటీవల చోటు చేసుకుంటున్న సామూహిక అత్యాచార ఘటనలను చూస్తే సామాన్యలకు కూడా భయమేస్తోంది. బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఉంది. చిన్నపిల్లలను కూడా వదలడం లేదు. కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించి కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలన్నింటికి మద్యపానం, మాదక ద్రవ్యాల వాడకం అన్నది ప్రధాన కారణమవుతోంది. పోలీసలు దర్యాప్తుల్లో ఇదే తేలుతోంది. ఆయా ఘటనల్లో నిందితులు పూటుగా మద్యం సేవించి.. ఆ మైకంలో ఉచ్ఛనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. మద్యం, గంజాయి విచ్చల విడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వానికి ఒడిగడుతున్నారు. అత్యాచార ఘటనల్లో అరెస్టవుతున్న నిందితుల్లో 60 శాతం మంది వరకూ మద్యం మత్తులో ఉన్నప్పుడే ఆ పైశాచిక చర్యకు పాల్పడుతున్నట్లు వెల్లడవుతోంది. మద్యం విచ్చలవిడిగా అమ్మడం,మాదక ద్రవ్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోక పోవడం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో పాలకులు గుర్తించాలి. మత్తులో పేట్రేగుతున్న ఉన్మాదులు..వరుసగా సామూహిక అత్యా చార ఘటనలకు పాల్పడుతున్న తీరును ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయాలి. అత్యాచార ఘటనల నిరోధానికి ఉమ్మడిగా పోరాడాలి. దీనికి ఫలానా వారు ప్రభుత్వంలో ఉన్నారు కనుక వారే బాధ్యులని నిందించలేం. ఎందుకంటే వారు చేసే అకృత్యాలకు అధికారపార్టీ వారు లైసెన్స్ ఇవ్వలేదు. వారు మద్యం మత్తులో చేసే ఘటనలు కనుక మద్యం అమ్మకాలపై ఆలోచన చేయాలి. ఇలాంటి ఘటనల్లో దోషులకు కఠిన శిక్షలు వేసేలా చేయాలి. మత్తులో ఉన్నవారికి విచక్షణ ఉండదు. తమ చర్యలపై నియంత్రణ ఉండదు. పశువాంఛ బయటపడే క్రమంలో అమానుష చర్యలకు తెగబడుతుంటారు. అలాంటి సందర్భాల్లో బాధితులు ఎవరైనా వారిని ఎదిరించినా, వారి నుంచి తప్పించుకోవటానికి ప్రయత్నించినా మరింత రెచ్చిపోతారు. హింసాత్మక చర్యలకు దిగుతారు. వీటిని మానసిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. మద్యం మత్తులో ఉండే వ్యక్తికి అదే మైకంలో ఉన్న మరో ఇద్దరు, ముగ్గురు తోడైతే వారి పశుత్వానికి అడ్డూ అదుపు ఉండదు. అలాంటి సందర్భాల్లో వారికి నిస్సహాయంగా, ఎదురించలేని స్థితిలో మహిళలు ఎవరైనా కనిపిస్తే అఘాయిత్యానికి తెగబడతారు. తాను ఒక్కడినే కాదని.. తనతో పాటు మరి కొందరు ఉన్నారన్న భరోసాతో మరింతగా రెచ్చి పోతారు.

## బుగ్గమఠం భూముల సర్వే

**తిరుపతి:** తిరుపతిలో బుగ్గమఠం భూముల సర్వేను అధికారులు చేపట్టారు. ఈ సర్వేలో డిస్ట్రిక్ట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ల్యాండ్ సర్వేయర్ చిట్టిబాబు, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. 16వ ఆర్థిక సంఘం పర్యటన దృష్ట్యా గత నెలలో సర్వే వాయిదా పడిన విషయం తెలిసిందే. ఆక్రమిత బుగ్గమఠం భూముల సర్వే కోసం గత నెల 11న దేవాదాయ శాఖ నోటీసులు ఇచ్చింది. మాజీ మంత్రి పెద్దిరెడ్డితోపాటు- మరో నలుగురికి నోటీసులు ఇచ్చారు.సర్వే నంబర్లలో 3.88 ఎకరాలు ఆక్రమించినట్లు నోటీసులు అందించారు. అయితే.. ఆ భూములతో తనకు సంబంధం లేదని మాజీ మంత్రి పెద్దిరెడ్డి పేర్కొన్నారు. తన సోదరుడు ద్వారకానాథరెడ్డి కొనుగోలు చేశారని చెప్పారు.

## మద్దతు ధరలు లేక రోడ్డెక్కుతున్న అన్నదాతలు



అమరావతి::రాష్ట్రంలో కనీస మద్దతు ధరలు లభించక రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడును సీఎం చంద్రబాబు పట్టించు కోవడం లేదని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టు-బడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు.. మీరు, మీ మంత్రులు, అధికార యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తి కూడా చూడకపోవడం ధర్మమేనా? అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ఇక, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరు శేనగ, టమోటా, అరటి, చీని, పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారని మండిపడ్డారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు.. ఇది న్యాయమేనా? అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, మిర్చి విషయంలో కూడా

చంద్రబాబు రైతులను నమ్మించి మోసం చేశారని మాజీ ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు.. క్వింటాకు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా రైతన్నలను మభ్యపెట్టారని తెలిపారు. అన్నం పెట్టే రైతులకు కూటమి ప్రభుత్వం సున్నం రాసిందన్నారు. మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3 వేల కోట్లు- పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు- ఖర్చు చేశాం.. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నామన్నారు. మీరు కొత్తగా ఏం చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా?.. పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు- కేటాయించడం దారుణమని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అయితే, ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే.. ఇప్పటికీ రోమ్

చక్రవర్తి ఫిడేలు వాయించినట్లు-గా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. జనాభాలో 60 శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారి తీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? అని ప్రశ్నించారు. కాగా, వెంటనే కూటమి ప్రభుత్వం తరఫున మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్నారు. కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యం చేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# మే 4 వ తేదీన నీట్ UG పరీక్ష నిర్వహణ సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

కర్నూల్ ఏప్రిల్ 28: మే 4 వ తేదీన నీట్ UG పరీక్ష నిర్వహణ సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..సోమవారం నీట్ UG పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై చీఫ్ సూపరింటెండెంట్ లు, లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 4 వ తేదీన నీట్ UG పరీక్ష కర్నూలు నగరం లోని 16 కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.. పరీక్షకు 4466 విద్యార్థులు హాజరు కానున్నారన్నారు..ఈ పరీక్ష మే 4 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు.పరీక్ష నిర్వహణ లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఒక్కొక్క పరీక్షా కేంద్రం వద్ద 2o2 పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు..అలాగే పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా కేంద్రాల వద్ద 163 BNSS section విధించాలని తహసీల్దార్ లను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సౌకర్యం ఉండాలని,తాగు నీటి వసతి కల్పించాలని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సరైన సమయానికి చేరుకునేందుకు అవసరమైన బస్సు సదుపాయాలు కల్పించాలని, రవాణా విషయంలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల దగ్గర మెడికల్ స్టాఫ్ తో పాటు, ఓఆర్ఎస్, మెడికల్ కిట్లు ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద దివ్యాంగ విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా సెంటర్ కు 3,4 వీల్ చైర్ ల చొప్పున ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..సెంటర్లలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేదా అని ముందుగా విజిట్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు..ప్రశ్నపత్రాలను సేఫ్ కస్టడీ లో ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలని డీఆర్వో ను ఆదేశించారు.. జిల్లా స్థాయిలో ఒక హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డీఆర్వో ను ఆదేశించారు..నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదేశించిన విధంగా నీట్ UG పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..సమావేశంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, నోడల్ అధికారి పాయల్ ప్రియదర్శిని, డిఎస్పీ బాబు ప్రసాద్, అదనపు డిఎంహెచ్వో డా.భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు..

# 50 లక్షల మంది వాల్మీకి బోయ ఓటర్స్,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కె పవన్ కళ్యాణ్ గారికి అండగా ఉంటాము.

## మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ బి లక్ష్మన్న.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

మంత్రాలయం నియోజకవర్గం మంత్రాలయం మే 3 శనివారం టౌన్ లో ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ,

మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న మాట్లాడుతూ వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించాలని ఆదిశగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, శ్రీ కె పవన్ కళ్యాణ్ కృషి చేయాలని లక్ష్మన్న విజ్ఞప్తి చేశారు. త్వరలో శ్రీ కె పవన్ కళ్యాణ్ గారిని కలిసి అన్ని విషయాలు చర్చిస్తామని, శ్రీ కె నాగబాబు హామీ ఇచ్చారని లక్ష్మణ తెలిపారు.మేము గత 40 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నాము. మా ముందు తరం వారు కూడా పోరాటం చేశారు. అసలు ఎస్టీ లో ఉన్న వాల్మీకి బోయలను అప్పటి రాజకీయ నాయకులు వాల్మీకి బోయలను కుట్రలు చేసి ఎందుకు విభజించి పాలించారు. 1956 ముందు వరకు వాల్మీకులందరూ వాల్మీకి బోయాలందరూ ఎస్టీలు గా ఉండేవాళ్ళం.అప్పటి ఉమ్మడి రాష్ట్రం 1956లో అప్పటి ప్రభుత్వం వాల్మీకులను విభజించి పాలించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి,వెస్ట్ గోదావరి ఐదు జిల్లాలలోని వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించి, మిగిలిన జిల్లాలలోని వాల్మీకి బోయలను బీసీ %ూ% లుగా గుర్తించారు. అంటే వాల్మీకి బోయలు బాగుపడడం అప్పటి రాజకీయ నాయకులకు ఇష్టం లేదు. వాల్మీకి బోయలను అగ్రవర్ణాల వారు రాజకీయ కొట్లాటలకు, తమకు ఊడిగం చేస్తూ తమ పల్లకిని మోయాలని వారు తమ దగ్గర వాల్మీకి బోయాలను పెట్టుకున్నారు. తరాలు మారిన వాల్మీకి బోయల బ్రతుకులు బాగుపడలేదనే చెప్పాలి. ఇప్పటికీ వాల్మీకి బోయలు విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో చాలా వెనుకబడి ఉన్నారు.



అందుకే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కే పవన్ కళ్యాణ్ వాల్మీకి బోయల జీవితాలు బాగు చేయుటకు నడుం బిగించాలని కోరుచున్నాము. ప్రస్తుతం వాల్మీకి బోయల ఎస్టీ బిల్లు కేంద్రంలో పెండింగ్లో ఉంది కనుక శ్రీ కే పవన్ కళ్యాణ్ గారి మీద దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి అపారమైన గౌరవం ఉంది, అందుకే శ్రీ కె పవన్ కళ్యాణ్ గారు వాల్మీకి బోయల ఎస్టీ బిల్లు కేంద్రంలో పెండింగ్లో ఉంది కనుక శ్రీ నరేంద్ర మోడీ గారికి వాల్మీకి బోయల ఎస్టీ బిల్లు కేంద్రంలో ఉభయ సభల్లో బిల్ పాస్ చేయాలని శ్రీ కే పవన్ కళ్యాణ్ గారు ఒక్క మాట చెబితే చాలు 50 లక్షల మంది వాల్మీకి బోయల జీవితాలు బాగుపడతాయి. జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కె పవన్ కళ్యాణ్ గారికి 50 లక్షల మంది వాల్మీకి బోయ ఓటర్స్ అండగా ఉంటామని వారి రుణం తప్పకుండా తీర్చుకుంటామని రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బి లక్ష్మన్న తెలిపారు.

రాయలసీమలోని ఎనిమిది జిల్లాలలో అత్యధిక సంఖ్యలో వాల్మీకి బోయ ఓటర్స్ ఉన్నారు. చట్ట సభ ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు ఓటమిలను నిర్ణయించేది వాల్మీకి బోయ ఓటర్సే . మా వాల్మీకి బోయ యువ నాయకులను కూడా స్వాగతిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి బోయలందరూ ఏకతాటి పైకి రావాల్సిన సమయం ఆసన్నమైనది. అందరూ ఒకే ఓటు బ్యాంకుగా మారండి. వాల్మీకి బోయల జాతి కొరకు త్యాగాలు చేయుటకు సిద్ధం కండి అని లక్ష్మన్న పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఒకే మాటపై ఒకే బాటపై ఉండి వాల్మీకి బోయాల జాతి కొరకు మన ముందు తరాల వారు బాగుపడుటకు మనమందరం త్యాగాలు చేయుటకు సిద్ధం కావాలని లక్ష్మన్న పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో బి.వి రవిచంద్ర, మిడిల్ దిన్నే రాగు, బి వరప్రసాద్, బి రాఘవేంద్ర, వన్నూరి, జి వెంకటేష్, అడవిరాగు, గిడ్డయ్య, ఎం రామకృష్ణ, మరియు వాల్మీకి బోయ నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల 8,9 తేదీల్లో తుడా టవర్స్ వాణిజ్య గదుల వేలం క్రమపద్ధతిలో నిర్వహించండి. ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, మే 03.**



మే 8,9, తేదీల్లో ఈ-వేలం ద్వారా తుడా టవర్స్ వాణిజ్య గదుల విక్రయాన్ని క్రమపద్ధతిలో నిర్వహించాలని తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలోని అన్నమయ్య కూడలి వద్ద నిర్మాణంలో ఉన్న తుడా టవర్స్ ను శనివారం ఉదయం అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తిరుపతిలోని అన్నమయ్య కూడలి వద్ద 3.60 ఎకరాల స్థలంలో Go13 అంతస్తులతో ప్రతిష్టాత్మకంగా "తుడా టవర్స్" నిర్మిస్తున్నామని అన్నారు. ఇందులో నివాసయోగ్యమైన గదులకు ఈ-వేలం నిర్వహించి విక్రయించడం జరిగిందని తెలిపారు. తుడా టవర్స్ గ్రౌండ్ ఫ్లోర్ (10 గదులు), మొదటి అంతస్తు (21 గదులు)లోని వాణిజ్య గదులను మే 8, 9 తేదిలలో ఈ-వేలం ద్వారా విక్రయించనున్నామని అన్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. వాణిజ్యపు గదులు 2000 నుండి 9000 చదరపు అడుగుల విస్తీర్ణముతో నగర వాణిజ్య సముదాయములకు అత్యంత అనువైనదిగా నిర్మించమని అన్నారు. వివరముల కొరకు తుడా కార్యాలయము, తుడా టవర్స్ వెబ్సైట్లు www.tudatowers.in/www.tudaap.in సంప్రదించాలని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ.రవీంద్ర, డి.ఈ. భాషా, తదితరులు ఉన్నారు.

# "పీ.ఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయం ఎదురుగా"



నమస్కారం:- 06/05/2025 మంగళవారం ఉదయం 10:30కు ఎమ్మిగనూరు మండలం, బనవాసి దగ్గర "పీ.ఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయం ఎదురుగా" సంబంధిత శాఖ మంత్రుల చేతులు మీదుగా "టెక్స్టైల్ పార్క్ భూమి పూజ" కార్యక్రమాన్ని నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి ఎమ్మిగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు, ఎన్టీఆర్ బాలకృష్ణ అభిమానులు, చేనేత కార్మికులు పెద్ద ఎత్తున హాజరై ఈ భూమి పూజ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాను. మీ డాక్టర్ బి వి జయ నాగేశ్వరరెడ్డి ఎమ్మిగనూరు శాసనసభ్యులు& PAC కమిటీ సభ్యులు, కర్నూల్ జిల్లా.

# ఎమ్మిగనూరు అర్బన్ పరిధిలో అద్దె ఇంట్లో ఉండి అద్దె కట్టలేక ఇబ్బందులు పడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న మాదిగలకు ఎమ్మిగనూరు అర్బన్ పరిధిలో ప్రభుత్వ స్థలం చూపించి ఒకరికి రెండు సెంట్లు చొప్పున స్థలం ఇచ్చి పట్టా ఇవ్వాలి,

**ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి హరిజన జయన్న మాదిగ**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు మే 3 శనివారం మండలం పరిధిలో ఉన్న ఎమ్మార్పీఎస్ నాయకులు వ్రాయునది ఎమ్మిగనూరు టౌన్ మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న మాదిగలు మాకు ఇంటి స్థలాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారం రెంటు కట్టలేక ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నాము ఒక దగ్గర రెంటు కడితే ఇంకో దగ్గర రెంటు పెంచుతూ ఉన్నారు. ఈ విధంగా గత కొన్ని సంవత్సరాల నుండి ఒకచోట నుండి ఒకచోటకు పోవడానికి మేము మా పిల్లలు కుటుంబం మొత్తం ఇబ్బందులు పడుతూ జీవనం చేస్తూ ఉన్నాము మాకు వచ్చే అరకొర కూలి డబ్బులతో జీవనం చేస్తూ అతి కష్టంగా బ్రతుకుతూ ఉన్నాము అంటూ ఎమ్మార్పీఎస్ సంఘానికి తెలియజేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం ఎమ్మార్వో గారికి ఎమ్మిగనూరు టౌన్ పరిధిలో ఎక్కడైనా సరే ప్రభుత్వ భూమి ఖాళీగా ఉంటే స్థలం చూపించి హద్దులు ఏర్పరచి ఒకరికి చొప్పున రెండు సెంట్లు స్థలం పట్టా ఇవ్వాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం మీడియా సమావేశం నిర్వహించి సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మిగనూరు టౌన్ అర్బన్ పరిధిలో మాదిగలు ఇంటి స్థలము మరియు ఇల్లు లేక ఎంతమంది ఇబ్బంది పడుతున్నారు వారందరి గురించి సర్వే చేసి అధికారులు, ప్రభుత్వం ప్రతి ఒక్కరికి రెండు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు ఇవ్వాలి అంటూ మాట్లాడారు రాబోయే రోజుల్లో ఈ విషయంపై జిల్లా కలెక్టర్ గారి దృష్టికి మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకుపోతామని మాట్లాడారు.

లిఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు

లిఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి హరిజన జయన్న మాదిగ

లిఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పరిగల ప్రకాష్ రాజ్ మాదిగ

లిఏపీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు మినిగ నాగేష్ మాదిగ

లిఏపీ ఎమ్మార్పీఎస్ తాలూక కార్యదర్శి మద్రి విజయ్ మాదిగ

లిమండల కార్యదర్శి ఆరెకంటి రాజు మాదిగ, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# "పవన్ కళ్యాణ్ గారిని విమర్శించే రేయ్ వైసిపిఏవైచీపి పేటిఎమ్ బ్యాచ్ జాగ్రత్త.!

## - తాలుకా జెఎస్పి నాయకులు బి సి నాగరాజు.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు మే 3 శనివారం

డిప్యూటీ సీఎం, జనసేనాధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి మీద వైఎస్ఆర్సిపి నాయకుల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎమ్మిగనూరు తాలుకా జనసేన పార్టీ ప్రధాన నాయకులు బి సి నాగరాజు, వైఎస్ఆర్సిపి నాయకులు సనాతన ధర్మం గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది, సనాతన ధర్మం గురించి మాట్లాడే నైతిక హక్కు ఏ వైఎస్ఆర్సిపి నాయకులకు లేదు, శనివారం మండల ఆఫీసు ఆవరణలో ఎమ్మిగనూరు తాలూకా జనసేన పార్టీ ప్రధాన నాయకులు బి సి నాగరాజు మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి గురించి మాట్లాడే నైతిక రాజకీయ విలువలు వైఎస్ఆర్సిపి నాయకులకు లేవని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో శాసనసభ్యులు, మంత్రులు వందల కొద్ది దేవాలయాల మీద, దేవుళ్ళ విగ్రహాల మీద దాడులు జరిగితే, విగ్రహాల తలే కదా విరిగింది వేరే విగ్రహాలు పెట్టిస్తాము, కాల్చింది రథమే కదా కొత్త రథం తయారు చేపిస్తామని సనాతన ధర్మాన్ని, హిందువులు మనోభావా లను కించపరి చేలాగా వ్యాఖ్యలు చేసిన వైయస్సార్సిపి నాయకులు మరిచిపోయారా అని హెద్దెవా చేశారు. హిందూ దేవుళ్ళ మీద, సనాతన ధర్మం మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు ఈరోజు సనాతన ధర్మం గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని తెలియజేశారు. అహోబిలం శ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమ కూల్చివేత గురించి కూడా పార్టీకి నివేదిక ఇచ్చామని తెలియజేశారు. తిరుపతిలో జరిగిన సంఘటన, సింహాచలంలో జరిగిన సంఘటనల గురించి మొదటగా స్పందించిన వ్యక్తి పవన్ కళ్యాణ్ గారిని, తిరుపతిలో జరిగిన సంఘటనలకు టీటీడీ



బోర్డు చైర్మన్ గారిని భక్తులకు క్షమాపణలూ చెప్పమని డిమాండ్ చేసిన వ్యక్తి పవన్ కళ్యాణ్ గారని తెలియజేశారు. సింహాచ లంలో జరిగిన సంఘటన తెలిసిన వెంటనే పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి అక్కడ గాయపడిన భక్తులను పరామర్శించి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జరిగిన సంఘటన గురించి కమిటీని ఏర్పాటు చేసి నివేదిక ఆలయ సిబ్బందికి తెలియచేయడం జరిగింది. మరి ఏ విధంగా కూటమి ప్రభుత్వము చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఎక్కడ సంఘటన జరిగినా వాడిని ఉపేక్షించకుండా భక్తుల మనోభావాలను కాపాడుతూ తీసుకున్న నిర్ణయాలను హర్షించాలి గాని, ఇవి ఏవి వైఎస్ఆర్సిపి నాయకులకు కనపడట్లేద అని ప్రశ్నించారు. కొద్ది రోజుల క్రితం లో కాశ్మీర్లో హిందువుల మీద ఉగ్రవాదులు కాల్పులు జరిపి 28 మంది హిందువులను కాల్చి చంపితే ఏ ఒక్క వైసీపీ నాయకుడు బయటికి వచ్చి స్పందించనప్పుడు, ఈరోజు సనాతన ధర్మం గురించి మాట్లాడే నైతిక హక్కు వైయస్సార్సీపీ నాయకులకు లేదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాశ్మీర్లో జరిగినటువంటి సంఘట నలకు వ్యతిరేకంగా ఎవరైతే ఉగ్రవాదుల దాడుల్లో చనిపోయిన కుటుంబాలకు శాంతి చేకూరాలని, ఉగ్రవాదుల చర్యలను వ్యతిరేకిస్తూ చనిపోయిన వారి కుటుంబాలకు మద్దతుగా నిలబడిన వ్యక్తి పవన్ కళ్యాణ్

గారని, మూడు రోజులు నిరసన కార్యక్రమాలను చేసింది జనసేన పార్టీ అని తెలియజేశారు. వైయస్సార్సీపీ పార్టీ లాగా, జగన్ మోహన్ రెడ్డి లాగ ముస్లిం, క్రిస్టియన్ సోదరుల

ఓట్ల కోసము మత రాజకీయాలు చేసే వ్యక్తి పవన్ కళ్యాణ్ గారు కాదని తెలియజేశారు. భవిష్యత్తులో ముస్లిం సోదరుల మీద కానీ, క్రిస్టియన్ సోదరుల మీద కానీ దాడులు జరిగిన బయటికి వచ్చి ధైర్యంగా మాట్లాడే వ్యక్తి పవన్ కళ్యాణ్ గారిని తెలియజేశారు.

# ఘనంగా అఖిల భారత యువజన సమాఖ్య AIYF 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు మే 3 శనివారం**

నిరుద్యోగులను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై యువత పోరాటాలకు సిద్ధం కావాలిఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం మతసామరస్యాన్ని కాపాడుకుందాంఎమ్మిగనూరు లెనిన్ భవన్ నందు ఏఐవైఎఫ్ 66 ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి తాలూకా సహాయ కార్యదర్శి విజేంద్ర అధ్యక్షత వహించగా ఏఐవైఎఫ్ మాజీ జిల్లా సహాయ కార్యదర్శి తిమ్మగురుడు ఏ ఐ వై ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించాడు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు రంగన్న ప్రస్తుత ఏ ఐ వై ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్ లు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దాదాపు 11 సంవత్సరాలు పైబడి అధికారంలో ఉన్నారు, అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని యువతకు మాట ఇచ్చి ఆ మాటను గాలికి వదిలేసారని మండిపడ్డారు, దేశంలో యువతకు ఇచ్చిన మాటను గాలికి వదిలేసి తన మిత్రులైన అంబానీ అదానిలకు ఈ దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం జనసేన బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువతకు అనేక హామీలు ఇచ్చి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 38 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాట ఇచ్చి 10 నెలలు గడుస్తా ఉన్నా దాని ఊసు ఎత్తలేదని మండిపడ్డారు,, మరోపక్క ప్రతి నిరుద్యోగునికి నిరుద్యోగ భృతి ఇస్తామని ఇచ్చేటువంటి హామీను గాలికి వదిలేసారని మండిపడ్డారు,, నిరుద్యోగులకు యువతకు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా యువకులంతా ప్రతిజ్ఞ చేసి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ముఖ్యంగా మతం పేరుతో జరిగే దాడులను అరికట్టే విధంగా మతసామరస్యంతో మెలిగే విధంగా ఏఐవైఎఫ్



గా యువతలో చైతన్యం కల్పించడానికి కృషి చేస్తామన్నారు ఈ సందర్భంగా జమ్ము కాశ్మీర్ లోని పహల్గమ్ ఉగ్ర దాడిని పిరికిపంద చర్యగా అభివర్ణిస్తూ ఉగ్రవాదాన్ని రూపుమాపడం కోసం యువకులంతా నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు , ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దేశవ్యాప్తంగా నిరుద్యోగులు యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించేందుకు

మే 15 నుండి 18 వరకు తిరుపతి మహా నగరంలో ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల నిర్వహించడం జరుగుతుందని ఈ మహా సభకు అధిక సంఖ్యలో యువతి యువకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు

ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పతాకావిష్కరణ అనంతరం ఉగ్రవాదం ను రూపుమాపేందుకు యువతలో చైతన్యం కలిగిస్తామని ఉగ్రవాదం పిరికిపందలు చర్య అని కొంతమంది మతం మౌఢ్యంతో మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టి సామరస్యాన్ని ధ్వంసం చేయాలని శక్తుల విధ్వంసక ప్రయత్నాలను తిప్పి కొట్టే విధంగా యువత

మన దేశం యొక్క లౌకికవాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని, కాపాడుకోవడం కోసం శాంతి, చైతన్యవంతంగా, సంఘీభావాలకు చిహ్నంగా , అసహనం కంటే అవగాహనతో , ద్వేషం కంటే ప్రేమతో, అసహనం కంటే, సమన్వయం అనే సందేశాన్ని ముందుకు తీసుకెళ్లి, శాంతి, ఐక్యత, సఖ్యత కోసం , దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటామని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు

ఈ కార్యక్రమంలో ఏఐవై ఎఫ్ మండల అధ్యక్షులు భాస్కర్ ఏఐవైఎఫ్ నాయకులు రామంజి. వాలి. వీరేష్. వెంకటేష్ ఆజూమ్ తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించుటకు పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,మే 03 :**

రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోందని, నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించేలా పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలని, పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు.శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పరిశ్రమల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి) సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ విధానంలో ఏప్రిల్ 2025 నుండి 240 పరిశ్రమలకు గాను 212 అనుమతులు ఇచ్చామని మరో 28 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 31 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 1.51 కోట్లు అందించడానికి ఆమోదం తెలిపామని అన్నారు. పెట్టుబడి సబ్సిడీ 3, విద్యుత్ సబ్సిడీ 14, వడ్డీ రాయితీ 14 యూనిట్లకు ఆమోదం తెలిపారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ప్రింటింగ్ క్లస్టర్, తిరుపతి, కలంకారీ క్లస్టర్, శ్రీకాళహస్తి,




నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్, ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి నందు ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలని అన్నారు ఈ సందర్భంగా అధికారులు వివరిస్తూ నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ మరియు ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపామని తెలిపారు.
పరిశ్రమలకు సంబందించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఏపిఐఐసి ద్వారా భూమి కేటాయించబడిన పరిశ్రమలు వివిధ దశలలో ఉన్నాయని, ఇంకా ప్రారంభించని వాటిని త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కే పి సుధాకర్, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి విజయ భరత్ రెడ్డి, జోనల్ మేనేజర్ తిరుపతి స్పెషల్ ప్రాజెక్ట్ జోన్ యల్. శివకుమార్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ రామకృష్ణ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, సంఘీక సంక్షేమ శాఖా అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఆర్.టి.ఓ మురళి మోహన్, తదితర అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 1999-2000పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

గోనెగండ్ల మే శనివారం మండలంలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థుల గ్రూప్ ఫోటో గోనెగండ్ల:-మండల కేంద్రమైన గోనెగండ్ల లో శనివారం స్థానిక భాషా పంక్షన్ హాల్ లో 1999-2000పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి భాషా పంక్షన్ హాల్ వరకు ర్యాలీ తో ఉపాధ్యాయులను ఘనంగా పూలమాలతో భాషా పంక్షన్ హాల్ కు చెరుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చిన్నప్పటి జ్ఞాపకాలు గుర్తు చేసుకోవడం పండుగ వాతావరణం నెలకొంది.దాదాపు 25సంవత్సరాల తర్వాత సిల్వర్ జూబ్లీ పంక్షన్ పూర్వ విద్యార్థులతో కలసి ముచ్చటించుకున్నారు.విద్యార్థులుతో, ఉపాధ్యాయులు,పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులకు పూలమాల, శాలువా, సన్మానం, చేశారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ,పూర్వ విద్యార్థులు , ఎప్పుడు కలిసి మెలిసి ఉండాలి అలాగే తోటి స్నేహితులకు ఎమైనా అవసరం పడుతే ఆదుకోవాలని సూచించారు.ఇలాంటి కార్యక్రమాలు ముందు, ముందు, చేసుకోవాలని, సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,వెంకట్రాముడు ,రామచంద్ర రెడ్డి, మాధవ స్వామి,కృష్ణయ్య,రాఘవ రెడ్డి, రాజేశ్వరి, అక్బర్, అన్వర్ భాష, పూర్వ విద్యార్థులు జి.జిక్రయ్య,గౌరవ మునెప్ప, సత్యనారాయణ శెట్టి, రామకృష్ణ,ఎస్.షేక్షావలి,గానిగ భాషా,ఓబన్న, అనురాధ,చంద్రకళ, సౌజన్యం, లక్ష్మి కృష్ణ,డి.అజుమ్మత్, మహాలక్ష్మి, సీతమ్మ,జయమ్మ,నసీమ్మ, ఖాసిం వలి, రాజేష్ రెడ్డి,చాకలి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 1999-2000పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**







గోనెగండ్ల మే శనివారం మండలంలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థుల గ్రూప్ ఫోటో గోనెగండ్ల:-మండల కేంద్రమైన గోనెగండ్ల లో శనివారం స్థానిక భాషా పంక్షన్ హాల్ లో 1999-2000పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి భాషా పంక్షన్ హాల్ వరకు ర్యాలీ తో ఉపాధ్యాయులను ఘనంగా పూలమాలతో భాషా పంక్షన్ హాల్ కు చెరుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చిన్నప్పటి జ్ఞాపకాలు గుర్తు చేసుకోవడం పండుగ వాతావరణం నెలకొంది.దాదాపు 25సంవత్సరాల తర్వాత సిల్వర్ జూబ్లీ పంక్షన్ పూర్వ విద్యార్థులతో కలసి ముచ్చటించుకున్నారు.విద్యార్థులుతో, ఉపాధ్యాయులు,పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులకు పూలమాల, శాలువా, సన్మానం, చేశారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ,పూర్వ విద్యార్థులు , ఎప్పుడు కలిసి మెలిసి ఉండాలి అలాగే తోటి స్నేహితులకు ఎమైనా అవసరం పడుతే ఆదుకోవాలని సూచించారు.ఇలాంటి కార్యక్రమాలు ముందు, ముందు, చేసుకోవాలని, సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,వెంకట్రాముడు ,రామచంద్ర రెడ్డి, మాధవ స్వామి,కృష్ణయ్య,రాఘవ రెడ్డి, రాజేశ్వరి, అక్బర్, అన్వర్ భాష, పూర్వ విద్యార్థులు జి.జిక్రయ్య,గౌరవ మునెప్ప, సత్యనారాయణ శెట్టి, రామకృష్ణ,ఎస్.షేక్షావలి,గానిగ భాషా,ఓబన్న, అనురాధ,చంద్రకళ, సౌజన్యం, లక్ష్మి కృష్ణ,డి.అజుమ్మత్, మహాలక్ష్మి, సీతమ్మ,జయమ్మ,నసీమ్మ, ఖాసిం వలి, రాజేష్ రెడ్డి,చాకలి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలోచనిపోయిన బాలుని కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వవాలి

## ఆర్డబ్ల్యూఎస్ ఉద్యోగి రాజారావుపై చర్యలు తీసుకోవాలి

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**

కుక్కల దాడిలో మరణించిన బాలుడు కుటుంబానికి స్థానిక ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,సహకారంతో మున్సిపాలిటీ నుండి రూ2 లక్షలు,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 3 లక్షలు,వెరసి రూ5 లక్షల రూపాయలు తక్షణ సాయం టీడీపీ మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య, కౌన్సిలర్ అంజి,నాయకులు వర్ధన్ రెడ్డి,పోలూరు రాఘవ రెడ్డి,జాకీర్,టైలర్ రాముడు,లు బాలుడి తల్లిదండ్రులకు అందించారు.వీరి తో పాటు బాలుడి కుటుంబానికీ టీడీపీ మాజీ ఎంపిటిసి సభ్యుడు జాకీర్ మారో రూ5 వేల ఆర్థిక సహాయం



అందించారు.ఇదే ఘటన పై బాధితులు నగర పంచాయతీ కార్యాలయం ఎదుట అందోళన నిర్వహించి,బాలుడు సయ్యద్ మొహిద్దీన్ (4) మృతికి సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.బాధిత కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియాను ఇవ్వాల్సిందేనని,దాడికి కారకులలైన ఆర్డబ్లుఏస్ ఉద్యోగి రాజరావు,పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్యాలయం నందు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని మండల స్పెషల్ అధికారిణి బషీర్ ఉన్నిసా బేగం, తాసిల్దార్ ప్రకాష్ బాబు,సీఐ వెంకటేశ్వరరావు, కమిషనర్ హరి ప్రసాద్,లకు ఇచ్చారు.స్పం దించిన ప్రభుత్వ అధికార యంత్రాంగం బాలుని మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి బాధిత కుటుంబానికి
ప్రభుత్వం నుండి సహాయం అందజేస్తామని భవిష్యత్తులోఇలాంటి సంఘటనలు జరగకుండా కుక్కల తరలింపును సోమవారం నుండి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్,డి.దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్,మధు, శ్రీకర్,ప్రదీప్,విజయ్ు,మారుతి,మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# వికలాంగుల పింఛన్లను పునః పరిశీలన ఎంపీడీఓ

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్మే 3**

సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామ సచివాలయం 3 నందు శనివారం సి.బెళగల్ మండల అభివృద్ధి అధికారిని ఎం. రాణెమ్మ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం లో భాగంగా వికలాంగుల పింఛన్లను పునః పరిశీలన చేశారు. గ్రామంలోని 31 మంది అంగ వైకల్యం కలిగిన వ్యక్తులు ఈనెల 14వ తేదీన ఉదయం 9 గంటలకు కర్నూలు సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి నందు మీ సదరం సర్టిఫికెట్ తో హాజరై మీ యొక్క వైకల్యమును పునః వరిశీలించుకోవాల్సిందిగా తెలియజేశారు. లేనియెడల మీయొక్క వికలాంగుల పింఛన్లు నిలుపుదల చేయబడునని తెలిపారు. అనంతరం



పోలకల్ గ్రామంలో గతంలో నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను, పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే ప్రభుత్వం నిర్వహించే సర్వేలను ఎప్పటికప్పుడే పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం విఆర్ఓ గ్రామ సచివాలయంలో అందుబాటులో ఉండడం లేదని గ్రామస్తులు ఎంపీడీఓకు తెలియజేశారు. అనంతరం సచివాలయంలో పలు రికార్డులను తనిఖీ చేశారు.ఈ
కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగమణి, వెల్ఫేర్ అసిస్టెంట్ సాంబశివుడు, డిజిటల్ అసిస్టెంట్ సుమన్ రావు, సర్వేయర్ సింధు, ఇంజనీర్ అసిస్టెంట్ లావణ్య తదితరులు ఉన్నారు.



# మద్దిలేటి స్వామి గుండంలో గల్లంతైన బాలుడు

- శోకసంద్రంలోమృతుని తల్లిదండ్రులు బంధువులు

**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి,:**



బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులోవెలసిన మద్దిలేటి స్వామి ఆలయంలో ఉన్న గుండంలోమణిధర్ 14 శనివారం ఈతకని వెళ్లి తిరిగిరాని లోకాలకు వెళ్ళాడు.వివరాల్లోకెళ్తే మండలం లోని అంబాపురం గ్రామానికి చెందిన జూలకంటి రామాంజనేయులు,పుల్లమ్మ కుమారుడు మృతుడు మాణిధర్ తన మేనమామ పిల్లల పుట్టు వెంట్రుకలు తీస్తుండగా,ఆ వేడుకలకు మణిధర్ హాజరై, సరదాగా ఆలయంలో ఉన్న పెద్దగుండంలో ఈతకు అని వెళ్లి,తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు.
దీంతో మృతుని తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు.ఏదేమైనా ఆలయంలోఉన్న గుండంలోఎవ్వరూ ఈతకు వెళ్లకుండా ఆలయ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు,భక్తాదులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొణిదెల గ్రామంలో టీడీపీ నాయకుడు కిరణ్‌కు మాతృవియోగం.

## నివాళులు అర్పించిన నందికొట్కూర్ ఎమ్మెల్యే జయసూర్య

**నందికొట్కూరు మే 3 ఉత్తేజిత ప్రతినిధి**

నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కిరణ్ కుమార్ మాతృమూర్తి కొంకతి సుగుణమ్మ( 62) శనివారం తెల్లవారుజామున మృతి చెందారు.మృతురాలు సుగుణమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు భర్త బాలన్న తెలిపారు.సుగుణమ్మ



అకాల మరణం చెందారన్న విషయం తెలుసుకున్న నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య కొణిదెలలోని వారి నివాసానికి చేరుకొని ఆమె భౌతిక ఖాయాన్ని దర్శించుకొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరమార్శించారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం సాయంత్రం అంత్యక్రియలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి, కట్టమంచి వళ్లపురెడ్డి జనార్దన్ రెడ్డి, సర్పంచ్ కొంగర నవీన్, రంగస్వామి, సీపీఎం బెస్త రాజు, ఎస్సీ ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యులు లింగాల నాగరాజు, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# రైతును విస్మరించిన కాంగ్రెస్

## కాంగ్రెస్‌పై భ్రమలు తొలగి పోయాయి

**నిజామాబాద్:** వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. రైతులకు ఉచితంగా ఎరువులు ఇవ్వడంలేదు. రుణమాఫీ సరిగా చేయలేదు. కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని శనివారం నాడిక్కడ తనను కలిసిన మీడియా మిత్రులతో అన్నారు. ఇందులో భాజపా పాత్ర కూడా ఉందని ఆరోపించారు. తెలంగాణ సమాజానికి కాంగ్రెస్ పాలన ప్రమాదకరంగా మారిందని, ఈ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చిందని అన్నారు. అన్నదాతలకు బిఆర్ఎస్, కెసిఆర్ ఎప్పుడూ అండగా నిలిచిందని అన్నారు. తెలంగాణ ఏర్పాటు వల్ల రైతులు, వారి కుటుంబాలు బాగుపడ్డాయని అన్నారు. ఒక్కకెసిఆర్ మాత్రమే రైతులకు మేలు చేయగలరని ప్రజలకు కూడా తెలిసిపోయిందని అన్నారు. రైతుల్ని ఆత్మగౌరవంతో బతికేలా చేయాల్సిన ప్రభుత్వం దాన్ని విస్మరించి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులను కల్పిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో 70 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధార పడ్డారు. అది ప్రమాదం అంచున ఉంది. వ్యవసాయాన్ని కాపాడు కోవడం ద్వారా తెలంగాణ సమాజాన్ని కాపాడాలనే లక్ష్యంతో కెసిఆర్ అనేక కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. రైతు ఆత్మగౌరవంతో బతికేందుకు కావాల్సిన అన్ని రకాల నిర్ణయాలు తీసుకున్నారు. రుణమాఫీ, గిట్టుబాటు ధర, పంటలకు బీమాపై బిఆర్ఎస్ అనేక చర్యలు తీసుకోగా ఇప్పుడు ప్రచారాలతో కాంగ్రెస్ కాలం గడుపుతోందని అన్నారు. పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తే రైతులు ఆత్మగౌరవంతో బతుకుతారని,కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని విస్మరించాయని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలంతా కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వారి సమస్యలను బిఆర్ఎస్ మాత్రమే పరిష్కరిస్తుందిన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి వేలమంది రైతులు, విద్యార్థులు బలయ్యారని అన్నారు.

# రూ.1500 కోట్ల ప్రాజెక్ట్.. భారీగా కొలువులు..

**తెలంగాణ:** తెలంగాణలో బయోగ్యాస్ ప్లాంట్ల అభివృద్ధి కోసం రూ. 1,500 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. బయోవెస్ట్, స్పెచ్‌టెక్, ఏకోమాక్స్ ఎనర్జీ సంస్థలు ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ద్వారా అత్యాధునిక సాంకేతికతతో అధిక మొత్తంలో బయో మీథేన్ ఉత్పత్తి చేయడంతో పాటు.. కొన్ని వేల ఉద్యోగాలు కూడా సృష్టించబడతాయి. ఈ ఇండో-దక్షిణాఫ్రికా సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి ఒప్పందంలో భాగంగా.. దక్షిణాఫ్రికాకు చెందిన స్పెచ్‌టెక్ ఇంజనీర్స్ తమ అత్యాధునిక బయోగ్యాస్ శుద్ధి వ్యవస్థలను తెలంగాణకు చెందిన బయోవెస్ట్‌కు అందిస్తుంది.

తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా వేగంగా ఎదుగుతోంది. ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరంలో తమ కార్యకలాపాలను ప్రారంభించాయి. మరికొన్ని సంస్థలు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతుండగా.. ప్రస్తుతం కార్యకలాపాలు నిర్వహిస్తున్న కొన్ని సంస్థలు తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలో, హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ రోబోటిక్స్ సంస్థ హెచ్‌సీ రోబోటిక్స్ తన కార్యకలాపాలను విస్తరించేందుకు సిద్ధమైంది.

సెంటిలియన్ నెట్‌వర్క్స్‌కు చెందిన ఈ సంస్థ, రాష్ట్రంలో అదనంగా రూ. 500 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు.. ఇటీవల మరో మల్టీనేషనల్ కంపెనీ హైదరాబాద్‌లో రూ.227 కోట్ల పెట్టుబడులు పెట్టింది. ఆటోమేషన్ పరికరాలను తయారు చేసే జపాన్ దేశానికి చెందిన కంపెనీ ఇంట్రాలాజిస్టిక్స్ ఇండియా తమ ఉత్పత్తి కేంద్రాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించింది. తాజాగా తెలంగాణ రాష్ట్రం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ.. దేశానికే ఆదర్శంగా నిలిచేందుకు సన్నద్ధమవుతోంది.



ఇందులో భాగంగా.. బయోగ్యాస్ ఉత్పత్తి రంగానికి ఊతమిచ్చేందుకు రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా విప్లవాత్మకమైన సాంకేతికతను పరిచయం చేస్తూ.. ఏకంగా రూ. 1,500 కోట్లకు పైగా పెట్టుబడులు రానున్నాయి. ఈ మేరకు బయోవెస్ట్ హోల్డింగ్స్, స్పెచ్‌టెక్ ఇంజనీర్స్ మరియు ఏకోమాక్స్ ఎనర్జీ సంస్థలు బయోగ్యాస్ రంగంలో ఒక నూతన శకానికి నాంది పలికేందుకు తెలంగాణ ప్రభుత్వంతో చేతులు కలిపాయి.

ఈ ఇండో-దక్షిణాఫ్రికా సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి ఒప్పందంలో భాగంగా.. దక్షిణాఫ్రికాకు చెందిన స్పెచ్‌టెక్ ఇంజనీర్స్ తమ అత్యాధునిక బయోగ్యాస్ శుద్ధి వ్యవస్థలను తెలంగాణకు చెందిన బయోవెస్ట్‌కు అందిస్తుంది. బయోవెస్ట్ తమ ప్రత్యేకమైన హర్భా మాడ్యులర్ డైజేషన్ టెక్నాలజీని స్పెచ్‌టెక్‌కు లైసెన్స్ ద్వారా అందిస్తుంది. ఈ హర్భా సాంకేతికత సాధారణ పద్ధతుల కంటే మూడు రెట్లు అధికంగా బయో మీథేన్‌ను ఉత్పత్తి చేస్తుంది. అంతేకాకుండా.. ఈ సాంకేతికతను హైదరాబాద్‌లో ఉత్పత్తి చేసేందుకు కూడా బయోవెస్ట్ అనుమతులు మంజూరు చేయనుంది.

ఈ సందర్భంగా ఏకోమాక్స్ ఎనర్జీ సీఈఓ, ఎండీ ఎం. రిత్విక్ రావు మాట్లాడుతూ.. తెలంగాణను హరిత శక్తి కేంద్రంగా మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. బయోగ్యాస్ ఆధారిత ఇంధన అవసరాల్లో స్వయం సమృద్ధి సాధించడంతో పాటు, వేలాది ఉద్యోగాలను సృష్టించి వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం అందించడమే తమ సంస్థల ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం యూరోప్ దేశాల నుండి గ్రీన్ ఫండ్స్.. డెవలప్‌మెంట్ బ్యాంకులనుండి పెట్టుబడులను సమీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

ఈ భాగస్వామ్యంపై దక్షిణాఫ్రికా రాయబారి హెచ్.ఈ. గిడియన్ స్పందించారు. ఇది కేవలం ఒక వ్యాపార ఒప్పందం మాత్రమే కాదని.. రెండు దేశాల ఉమ్మడి ఆవిష్కరణల ద్వారా బలమైన భవిష్యత్తును నిర్మించేందుకు తీసుకున్న ఒక ధైర్యవంతమైన చర్య అని ఆయన అభివర్ణించారు. హర్భా కేవలం ఒక సాంకేతికత మాత్రమే కాదని.. ఇది ఒక దృఢ సంకల్పానికి నిదర్శనమని ఆయన నొక్కి చెప్పారు. ఈ ఒప్పందం ఇరు దేశాల మధ్య టెక్నాలజీ సహకారానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రూ. 20కే కాంబి టికెట్.. వారికి మాత్రమే అవకాశం..



**తెలంగాణ:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) హైదరాబాద్ నగర ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించేందుకు ఒక వినూత్నమైన పథకాన్ని గురువారం.. మే 1వ తేదీన ప్రారంభించింది. 'మెట్రో కాంబి టికెట్' పేరుతో ప్రవేశపెట్టిన ఈ ప్రత్యేక టికెట్ ద్వారా.. నెలవారీ బస్సు పాస్ కలిగిన ప్రయాణికులు ఇకపై హైదరాబాద్ నగరం అంతటా నడిచే మెట్రో డీలక్స్ బస్సులలో కూడా ప్రయాణించవచ్చు.

ఈ కొత్త సౌకర్యం ప్రయాణికులకు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి మరింత అనువైన మార్గాన్ని సుగమం చేస్తుంది. ప్రస్తుతం ఉన్న నెలవారీ పాస్ హోల్డర్లకు ఇది ఒక అప్‌గ్రేడ్ లాంటిది. వారు కేవలం స్వల్ప అదనపు రుసుము చెల్లించడం ద్వారా మెరుగైన సౌకర్యాలు కలిగిన మెట్రో డీలక్స్ బస్సులలో ప్రయాణించవచ్చు. టీజీఎస్ఆర్టీసీ విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం.. ఈ కాంబి టికెట్‌ను ప్రయాణికులు కోరినప్పుడు బస్సు కండక్టర్లు జారీ చేస్తారు. అంతేకాకుండా.. ఈ టికెట్ ఆ ప్రత్యేక ప్రయాణానికి మాత్రమే చెల్లుబాటు అవుతుంది. అంటే.. ప్రతిసారి మెట్రో డీలక్స్ బస్సులో ప్రయాణించాలనుకున్నప్పుడు, ప్రయాణికులు ఈ కాంబి టికెట్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మెట్రో ఎక్స్‌ప్రెస్ మరియు సాధారణ బస్సు పాస్ కలిగిన వారికి ఈ సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కేవలం రూ. 20 అదనంగా చెల్లించడం ద్వారా వారు మెట్రో డీలక్స్ బస్సులలో సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ఆస్వాదించవచ్చని ఆయన అన్నారు. ఈ కాంబి టికెట్ ప్రయాణం ప్రారంభించినప్పటి నుండి చివరి స్టాప్ వరకు చెల్లుబాటు అవుతుందని కూడా ఆయన స్పష్టం చేశారు.

దీనివల్ల దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకుజజ ముఖ్యంగా వృద్ధులు, మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. సాధారణ బస్సులలో రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో మెట్రో డీలక్స్ బస్సులు వారికి మరింత సౌకర్యాన్ని అందిస్తాయి.

టీజీఎస్ఆర్టీసీ తీసుకున్న ఈ నిర్ణయం ప్రయాణికుల నుండి మంచి స్పందన పొందుతోంది. తక్కువ ధరలో మెరుగైన ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ సౌకర్యాన్ని మరింత విస్తరించాలని.. మరిన్ని వినూత్నమైన ప్రయాణ పథకాలను ప్రవేశపెట్టాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

ఇదిలా ఉండగా.. హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ప్రజలకు మరింత మెరుగైన.. సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించడానికి చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రాబోయే జూలై నాటికి అదనంగా 200 సరికొత్త బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ 200 బస్సుల్లో దాదాపు 150 బస్సులు అత్యాధునిక ఎలక్ట్రిక్ బస్సులు కావడం విశేషం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత సిటీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. చాలా బస్సులు ముఖ్యంగా రద్దీ సమయాల్లో కిక్కిరిసిపోతున్నాయి. ఈ అధిక రద్దీని తగ్గించడంతో పాటు, ప్రయాణికులకు మరింత సౌకర్యాన్ని కల్పించేందుకు టీజీఎస్ఆర్టీసీ ఈ కొత్త బస్సులను అందుబాటులోకి తెస్తోంది.

## రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితా రెడీ..

**తెలంగాణ:** తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. మొదటి విడతలో భాగంగా మూడు నెలల క్రితం రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసి.. మొత్తం 70,122 ఇళ్లకు అనుమతులు మంజూరు చేశారు. వీటిలో 46,432 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయగా, ఇప్పటి వరకు 16,189 మంది మాత్రమే నిర్మాణ పనులు ప్రారంభించారు. పునాది దశ పూర్తి చేసుకున్న 2,341 మందికి మొదటి విడత చెల్లింపుగా రూ. లక్ష చొప్పున నిధులు విడు దలయ్యాయి. వీరంతా తమ ఇళ్ల నిర్మా ణాలను వేగంగా పూర్తి చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. అయితే.. ఈ వారంలో ప్రభుత్వం రెండో విడతలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

ఇక ప్రభుత్వం ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తామని ప్రకటించినప్పటికీ.. అనేక ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయి. దీంతో నిర్మాణ పనులు ఆలస్యమవుతున్నాయి. అంతేకాకుండా.. ఇంటి నిర్మాణం 600 చదరపు అడుగుల లోపే చేపట్టాలనే నిబంధన కొందరు లబ్ధిదారులను నిరుత్సాహపరుస్తోంది. దీనివల్ల ఇళ్లు మంజూరైనా కూడా నిర్మాణం ప్రారంభించడానికి వెనుకాడుతున్నారు. మరికొన్ని గ్రామాల్లో మేస్త్రీల కొరత తీవ్రంగా ఉండటంతో.. ఉన్న కొద్దిమంది మేస్త్రీలు కూడా ముందుగానే పెద్ద మొత్తంలో అడ్వాన్స్ డిమాండ్ చేస్తుండటంతో పేద లబ్ధిదారులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.

నిర్మాణ వ్యయం కూడా లబ్ధిదారులకు భారంగా మారుతోంది. మార్కెట్‌లో స్టీల్, సిమెంట్, కంకర వంటి వాటి



ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ప్రభుత్వం ఈ కంపెనీలతో మాట్లాడి ధరలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు. అనేక గ్రామాల్లో అధికారులు మరియు సిబ్బంది లబ్ధిదారులకు నమూనా ఇంటిపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించకపోవడం వల్ల గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కొలతల పేరుతో అధికారులు కొత్త నిబంధనలు విధిస్తున్నారని, దీనివల్ల బిల్లులు సకాలంలో వస్తాయో లేదో అని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఈ సమస్యలపై తక్షణమే స్పందించి, లబ్ధిదారుల సందేహాలను నివృత్తి చేయాలని కోరుతున్నారు.

## వైష్ణవి నీ పట్టుదలకు హ్యాట్సాఫ్.. ఒకేసారి 5 బ్యాంకు కొలువులు



**జగిత్యాల:** నేటి కాలంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే మాటలు కాదు. అందునా బ్యాంక్ జాబ్ కొట్టడం అంత తేలిక కాదు. ఎందుకంటే.. ప్రస్తుత కాలంలో.. బ్యాంకు పరీక్షలు.. దాదాపు యూపీఎస్సీ ఎగ్జామ్స్ అంత కఠినంగా ఉంటున్నాయి. రెండుమూడేళ్ల పాటు పూర్తి ఏకాగ్రతతో చదివితే తప్ప బ్యాంకు పరీక్షల్లో విజయం సాధించడం కష్టం. కానీ కొందరు మాత్రం.. కృషి, పట్టువదలని దీక్షలతో కసిగా చదివి.. ఒకే సారి ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికవుతు న్నారు. ఈ కోవకు చెందిన యువతి గురించే ఇప్పుడు మనం చెప్పుకోబోతున్నాం. ఒక్క బ్యాంక్ జాబ్ సాధించడం కోసమే ఏళ్లకు ఏళ్లు కష్టపడి చదువుతుంటే.. ఈ యువతి మాత్రం.. ఒకేసారి ఏకంగా 5 బ్యాంకు కొలువులు సాధించి.. ఔరా అనిపించింది. ఆమె సాధించిన విజయాన్ని చూసిన ప్రతి ఒక్కరు ఆమె సంకల్పానికి హ్యాట్సాఫ్ చెబుతున్నారు. ఇంతకు ఆ యువతి ఎవరు.. ఎంతటి దుర్లభమైన లక్ష్యం అయినా సరే.. ఏకాగ్రతతో కష్టపడితే విజయం సొంతమవు తుందని నిరూపించింది జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఇట్టే వైష్ణవి. కలలు కనడం కాదు.. వాటిని సాకారం చేసుకోవాలంటే ప్రణాళిక ముఖ్యమని.. సమయం వృథా చేయకుండా చదివితే మొదటి ప్రయత్నంలోనే బ్యాంకు జాబ్ సాధించవచ్చని నిరూపించింది. ఇటీవలే కొండగట్టు జేఎన్‌టీయూలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన వైష్ణవి.. వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా...బ్యాంకింగ్ ఉద్యోగాల పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వడం కోసం కోచింగ్ తీసుకుంది. కష్టపడి చదివి.. ఒకేసారి 5 బ్యాంకు కొలువులు సాధించింది.

రీజినల్ రూరల్ బ్యాంక్(ఆర్ఆర్‌బీ), ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్(ఐబీపీఎస్) సహా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన 5 పోటీ పరీక్షల్లో మంచి మార్కులు సాధించింది వైష్ణవి. ఏప్రిల్ రెండో వారంలో వెలువడిన ఫలితాల్లో బ్యాంక్ ఆఫ్ బరోడాలో స్పెషల్ ఆఫీసర్, కెనరా బ్యాంక్‌లో క్లర్క్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో క్లర్క్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ప్రొబేషనరీ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో లోకల్ బ్యాంక్ ఆఫీసర్ ఉద్యోగాలకు సెల్ట్ అయ్యింది. ప్రస్తుతం వైష్ణవి ఆర్మూరులో యూనియన్ బ్యాంక్‌లో లోకల్ బ్యాంక్ ఆఫీసర్‌గా ఉద్యోగంలో చేరింది. పదో తరగతి వరకు జగిత్యాలలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదివిన వైష్ణవి.. ఇంటర్‌మీడియట్ కూడా జగిత్యాలలోని ఓ ప్రైవేటు కాలేజీలో పూర్తి చేసింది. ఆ తర్వాత కొండగట్టు జేఎన్‌టీయూలో ఇంజినీరింగ్ పూర్తి చేసింది. చిన్న వయసులోనే.. వైష్ణవి 5 బ్యాంకు కొలువులు సాధించడంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తన ప్రయాణంలో.. తల్లిదండ్రులు విజయలక్ష్మి, వీరేశం ప్రోత్సాహం మరవలేనిదని వైష్ణవి చెబుతోంది. ఇక గతంలో మంచిర్యాలకు చెందిన ఓ యువకుడు 7 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి.. ఎందరికో ఆదర్శంగా నిలిచాడు.

## ఈజీగా ఆస్థుల రిజిస్ట్రేషన్.. పెరిగిన రిజిస్ట్రార్ కార్యాలయాలు..

**తెలంగాణ:** తెలంగాణలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానానికి ప్రజల నుంచి వస్తున్న విశేషమైన స్పందనను దృష్టిలో ఉంచుకుని.. రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని మరిన్ని కార్యాలయాలకు విస్తరించాలని నిర్ణయించింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ విషయాన్ని తెలియజేస్తూ.. ఈ నెల 7వ తేదీ నుండి రాష్ట్రంలోని మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కూడా స్లాట్ బుకింగ్ విధానం అమలులోకి వస్తుందని ప్రకటించారు. గత నెల 10వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అమలు చేయగా.. ఏప్రిల్ 30వ తేదీ నాటికి ఆ కార్యాలయాల్లో సగటున 866 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయబడ్డాయని ఆయన వివరించారు. హైదరాబాద్ సచివాలయంలోని తన కార్యాలయంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ విభాగంపై మంత్రి పొంగులేటి సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు.

రెండవ దశలో స్లాట్ బుకింగ్ విధానం అమలు చేయనున్న 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల జాబితాను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ కార్యాలయాలు వివిధ జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. అవి: వరంగల్, మంచిర్యాల, షాద్‌నగర్, నర్సంపేట, గజ్వేల్, ఉప్పల్ (మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా), షేర్ లింగంపల్లి (రంగారెడ్డి జిల్లా), ఘట్‌కేసర్ (యాదాద్రి భువనగిరి జిల్లా), గద్వాల్ (జోగులాంబ గద్వాల్ జిల్లా), ఫరూక్ నగర్ (రంగారెడ్డి జిల్లా), మల్కాజ్‌గిరి (మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా), సిద్ధిపేట పట్టణ గ్రామీణం, హైదరాబాద్ సౌత్ రిజిస్ట్రార్ ఆఫీస్, కల్వకుర్తి (నాగర్‌కర్నూల్ జిల్లా), వనస్థలిపురం (హైదరాబాద్), ఘన్‌పూర్ (జనగామ జిల్లా), పెద్దపల్లి (పెద్దపల్లి జిల్లా), మహేశ్వరం (రంగారెడ్డి జిల్లా), బీబీనగర్ (భువనగిరి జిల్లా), నారపల్లి (యాదాద్రి భువనగిరి జిల్లా), జనగాం (జనగామ జిల్లా), మేడ్చల్ (మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా), వనపర్తి (వనపర్తి జిల్లా), మరియు రంగారెడ్డి జిల్లాలోని మరొక కార్యాలయం. స్లాట్ బుకింగ్ విధానం ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేయడం.. కార్యాలయాల్లో ఎక్కువసేపు వేచి ఉండే సమయాన్ని తగ్గించడం.

ఈ విధానం ద్వారా, పౌరులు తమకు అనుకూలమైన సమయాన్ని ముందుగానే ఆన్‌లైన్‌లో బుక్ చేసుకో వచ్చు. దీనివల్ల కార్యాలయాల్లో రద్దీ తగ్గుతుంది. సిబ్బంది కూడా సమర్థవంతంగా తమ విధులను నిర్వర్తించడానికి అవకాశం లభిస్తుంది. స్లాట్ బుకింగ్ విధానం అమలవుతున్న 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుండి పోస్ట్ కార్డుల ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించగా.. 94 శాతం మంది ఈ విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేసినట్లు అధికారులు మంత్రికి తెలిపారు.

ఈ విజయాన్ని సాధించిన అధికారులందరినీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పనిచేసి స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.

## రూ.కోటి వరకు లోన్.. 50 శాతం రాయితీ..

**తెలంగాణ:** కచ్చితమైన సమాచారం తెలియక చాలా మంది వాటిని ఉపయోగించుకోలేక నష్టపోతున్నారు. అలాంటి ఓ పథకం గురించి ఇప్పుడు మనం చెప్పుకోబోతున్నాం. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ పథకం కింద ప్రభుత్వం అర్హులైన వారికి రూ.కోటి వరకు లోన్ ఇస్తుంది. అంతేకాక 50 శాతం రాయితీ కూడా అందిస్తుంది. అయితే చాలా మందికి ఈ పథకం గురించి పూర్తిగా తెలియదు. ఇంతకు ఈ పథకం ఏంటిది.. ఎవరు అర్హులు.. ఎలా అప్లై చేసుకోవాలి అనే వివరాలు..

జీవాల పెంపకం కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా రుణాలను అందిస్తోంది. ఎందుకంటే.. దేశంలో రోజు రోజుకు మాంసం వినియోగం పెరుగుతోంది. అయితే డిమాండ్‌కు సరిపడా మాంసం ఉత్పత్తి లేదు. దాంతో మాంసం ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం జీవాలపెంపు కోసం రుణాలు మంజూరు చేస్తుంది. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ (ఎన్ఎల్ఎం) పథకం కింద కేంద్ర ప్రభుత్వం.. సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేస్తోంది.దీని ద్వారా గొర్రెలు, మేకలు, పొట్టేళ్లు, నాటుకోళ్లు, పందులు, పుంజుల పెంపకంతో పాటుగా పశు గ్రాసం, దాన పరిశ్రమలను ప్రోత్సహించేందుకు 2021-22లో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించారు. అయితే ఈ స్కీమ్ గురించి చాలామందికి పెద్దగా తెలియదు.. పైగా సరైన అవగాహన లేకపోవడంతో రుణాలు తీసుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదు.దాంతో ఎంతో ప్రయోజనం కలిగి ఉన్న పథకం నిరూపయోగం అవుతోంది.

### యూనిట్ కు 50 శాతం సబ్సిడీ

ఎన్ఎల్ఎం పథకం కింద.. అర్హులైన వారికి రూ.15 లక్షల నుంచి రూ. కోటి వరకు రుణాలు ఇస్తున్నారు అధికారులు. సెలెక్ట్ చేసుకున్న యూనిట్ ఆధారంగా ఈ రుణం మొత్తంలో సుమారు 50 శాతం సబ్సిడీ లభిస్తోంది. దరఖాస్తుదారుడి ఫొటో, అడ్రస్, ఆధార్ కార్డు, బ్యాంకు స్టేట్మెంట్ అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఎలాంటి ఫీజు చెల్లించనవసరం లేదు. చాలా కాలంగా ఈ పథకం నిరూపయోగంగా ఉండటంతో.. తాజాగా అధికారులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఎల్ఎం స్కీంపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఓ అధికారి మాట్లాడుతూ.. పశుసంతతిపై మార్కెట్లో దుష్ప్రచారం పెరిగిపోవడం వల్ల లబ్ధిదారులు ఆశించిన స్థాయిలో ఈ పథకం మీద ఆసక్తి చూపడం లేదు. దీనిపై విస్తృతంగా ప్రచారం చేసి చైతన్య పరుస్తున్నాం. ప్రతి యూనిట్ మీద అభ్యర్థులకు 50 శాతం సబ్సిడీ లభిస్తుంది. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ స్కీంని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## బస్సు ఎక్కుతూ కిందపడ్డా.. ఆపని డ్రైవర్..

### 10 కి.మీ. ఛేజ్ చేసి నిలదీసిన మహిళ

**తెలంగాణ:** మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు తర్వాత ఆర్టీసీ బస్సుల్లో గొడవలు ఎక్కువయ్యాయి. టిక్కెట్టు డబ్బులు ఇవ్వలేదని, తను ఆపుకున్న సీట్లో ఇంకెవరో కూర్చొన్నారని, బస్సు ఆపలేదని, చేయి తాకిందని, కాలు తాకిందని, తోసుకుంటూ వెళ్లారని తరచుగా ఇలాంటి గొడవలు కనిపిస్తుంటాయి. అయితే ఇలాంటి ఘటనే హైదరాబాద్ ఉప్పల్‌లో జరిగింది. తాను కింద పడినా, తన పిల్లలు ఎక్కే వరకు బస్సు ఆపలేదని 10 కిలో మీటర్లు వెంబడించింది ఓ మహిళ. కండక్టర్, డ్రైవర్‌ను నిలదీసింది.

బస్సులో జరిగే గొడవలు సాధారణంగా చూస్తుంటాం. ఎక్కువగా ప్రయాణికుల మధ్య సీట్ల కోసం కొట్లాటలు జరుగుతాయి. చిల్లర డబ్బుల విషయంలో అప్పుడప్పుడూ కండక్టర్‌తో కూడా పంచాయితీ పెట్టుకుంటారు. ఎక్కేందుకో, దిగాల్సిన చోట బస్సు ఆపలేదని డ్రైవర్‌తో కూడా ప్రయాణికులు వాగ్వాదానికి దిగడం చూస్తూనే ఉంటం. మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు తర్వాత మహిళలు కనిపిస్తే డ్రైవర్లు కూడా ఆపకుండానే వెళ్తున్నారు. హైదరాబాద్ ఉప్పల్‌లో ఓ మహిళ బస్సు ఎక్కేందుకు ప్రయత్నించగా.. ఎక్కే వరకు ఆపలేదని గొడవకు దిగింది. కానీ అలా ఇలా కాదు.. ఏకంగా 10 కిలో మీటర్లు బస్సును వెంబడించి మరీ గొడవకు దిగింది.

ఉప్పల్ ఎక్స్ రోడ్డు వద్ద ప్రతి రోజు బస్సు ఎక్కుతుందంట. ఎప్పటి లాగా ఈ రోజు కూడా తన పిల్లలతో కలిసి బస్సు ఎక్కేందుకు వచ్చిందట. దాదాపుగా ఫుల్ రష్‌గా ఉండే ఆర్టీసీ బస్సులో ఎక్కేవారు ఎక్కుతుంటారు. దిగేవారు దిగుతుంటారు. ఎవరికేం ఇబ్బంది అయితుందో అని ఆలోచించేంత టైం ఎవరికీ ఉండదు. అలానే ఆ బస్సులో కూడా జరిగిందట. ఆ రద్దీలో ఎలాగోలా ఆ మహిళ బస్సెక్కిదంట. కానీ పిల్లలు మాత్రం కిందనే ఉండిపోయారంట. తన పిల్లలు ఎక్కేవరకు ఆపమని అడిగినా.. డ్రైవర్ ఆపలేదట. పైగా తాను దిగిపోతానని చెప్పినా కూడా దిగేవరకు ఆపలేదట. దీంతో రన్నింగ్‌లోని మహిళ కిందకు దిగేసిందట.

తన పిల్లలు బస్కెక్కలేదని కిందకు దిగిన ఆ మహిళకు. కండక్టర్, డ్రైవర్‌పై కోపమొచ్చింది. అంతటితో ఆగలేదు. ఏకంగా 10 కిలో మీటర్లు వరకు బస్సును వెంబడించింది. తనకు జరిగిన ఇబ్బందిపై కండక్టర్, డ్రైవర్‌ను కడిగిపారేసింది. తాను కిందపడి గాయాలైతే ఎవరు దిక్కని ఆవేదన వ్యక్తం చేసింది. అందరూ దిగి, కింద ఉన్నవాళ్లు బస్సెక్కేవరకు చూసుకోవాల్సిన బాధ్యత డ్రైవరదేనని హితవు పలికింది.

కండక్టర్, డ్రైవర్ మాత్రం ఆ మహిళదే తప్పు అని చెప్తున్నారు. బస్సు కదిలిన తర్వాత కిందకు దిగిందంటున్నారు. పైగా మా మీదనే కోప్పడుతోందని తెలిపారు. బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ప్రతి స్టాప్‌లో ఎంతో మంది ఎక్కుతుంటారు, దిగుతుంటారు.. అందరినీ తాము గమనించాలంటే సాధ్యం కాదంటున్నారు.

టీడీఎస్ఆర్టీసీ కొత్తగా మెట్రో కాంబి టికెట్‌ను ప్రవేశపెట్టింది. సాధారణ బస్సు టికెట్ లేదా నెలవారీ పాస్ ఉన్నవారు రూ.20 అదనంగా చెల్లించి మెట్రో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే సౌలభ్యాన్ని తీసుకువచ్చింది.

## దరఖాస్తులు ఆహ్వానం.. మే 24 చివరి తేదీ...

**తెలంగాణ:** తెలంగాణ దేవాదాయ శాఖ దూపదీప నైవేద్య పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని అర్హత కలిగిన దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తోంది. ఎంపికైన ఆలయాలకు నెలకు రూ. 4,000, అర్చకులకు రూ. 6,000 వేతనం చెల్లిస్తారు. కనీసం 15 ఏళ్ల నాటి ఆలయాలు ఈ నెల 24లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. భారతదేశం ఆధ్యాత్మికతకు, భక్తికి నిలయం. ఎన్నో పురాతన దేవాలయాలు మన సంస్కృతిని, సంప్రదాయాలను తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్నాయి. అయితే.. కాలక్రమంలో సరైన పోషణ లేక, ఆదాయం లేక అనేక చిన్న దేవాలయాలు వెలుగు కోల్పోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ఇలాంటి ఆలయాలు కేవలం ప్రార్థనా మందిరాలు మాత్రమే కాకుండా, ఆయా గ్రామాలకు సాంస్కృతిక కేంద్రాలుగా కూడా విలసిల్లుతుంటాయి. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్థికంగా వెనుకబడిన దేవాలయాలకు చేయూతని చ్చేందుకు ఒక గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించింది అదే 'ధూప దీప నైవేద్య పథకం'.

ఈ పథకం ద్వారా నిధులు సమకూర్చేందుకు అర్హులైన ఆలయాల నుండి దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ పథకం కింద ఎంపికైన దేవాలయాలకు నెలకు రూ. 4,000 ఆర్థిక సహాయం, అలాగే ఆ ఆలయ అర్చకులకు నెలకు రూ. 6,000 వేతనం దేవాదాయ శాఖ ద్వారా నేరుగా చెల్లించబడుతుంది.

ఈ విషయాన్ని దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకటరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ఆర్థిక సహాయం పొందడానికి అర్హత కలిగిన ఆలయాలు ఈ నెల 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా.. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే ఆలయం కనీసం 15 సంవత్సరాల క్రితం నిర్మించబడి ఉండాలని నిబంధన విధించారు.

రాష్ట్రంలోని అనేక చిన్న దేవాలయాలు సరైన ఆదాయం లేక పూజలు నిర్వహించడానికి, అర్చకులకు వేతనాలు ఇవ్వడానికి కూడా ఇబ్బందులు పడుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ఈ దూపదీప నైవేద్య పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పురాతన దేవాలయాలకు కొంత ఆర్థిక భరోసా లభిస్తుంది. తద్వారా ఆయా గ్రామాల్లో దేవాలయాల నిర్వహణ సక్రమంగా జరిగి.. సాంప్రదాయ పూజా కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతాయి. అంతేకాకుండా.. అర్చకులకు కొంతైనా వేతనం అందుతుండటంతో వారి జీవనోపాధికి కూడా తోడ్పడుతుంది.

ఈ పథకం కేవలం ఆర్థిక సహాయం అందించడం మాత్రమే కాదు.. ఇది గ్రామీణ సంస్కృతిని, ఆధ్యాత్మికతను పరిరక్షించే ఒక ప్రయత్నం. తరతరాలుగా వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలు కొనసాగాలంటే దేవాలయాలు సక్రమంగా నిర్వహించబడాలి. ఈ నేపథ్యంలో దేవాదాయ శాఖ తీసుకున్న ఈ చర్య ఎంతోమందికి ఊరటనిచ్చే విషయం. అర్హులైన దేవాలయాల నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆలయాల అభివృద్ధికి పాటుపడాలని ప్రభుత్వం కోరుతోంది.



## విశాఖ భూములపై సురేష్ ప్రొడక్షన్స్‌కు షాక్..

**విశాఖ:** విశాఖపట్నంలో రామానాయుడు స్టూడియో భూముల వ్యవహారం సుప్రీం కోర్టుకు చేరింది. ఏపీ ప్రభుత్వం జారీ చేసిన షోకాజ్ నోటీసుల్ని సవాల్ చేస్తూ సురేష్ ప్రొడక్షన్స్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం విచారణ జరిపింది. ఈ పిటిషన్‌లో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది.. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం కుదరదని తేల్చి చెప్పింది. ఒకవేళ అవసరం అనుకుంటే కనుక ప్రభుత్వ షోకాజ్ నోటీసుపై సంబంధిత కోర్టును ఆశ్రయించాలని సూచించింది. అయితే ఈ పిటిషన్‌ను వెనక్కు తీసుకుంటామని (ఉపసంహరించుకుంటామని) సురేష్ ప్రొడక్షన్స్ కోరగా ధర్మాసనం అనుమతించింది.

గతంలో ఫిల్మ్‌సిటీ కోసం రామానాయుడు స్టూడియోస్‌కు కేటాయించిన భూములను.. ఇతర అవసరాలకు వాడుకోవచ్చని గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సురేష్ ప్రొడక్షన్స్‌కు అనుమతి ఇచ్చింది. ఈక్రమంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ భూములపై షోకాజ్ నోటీసు ఇచ్చింది. గత ప్రభుత్వ నిర్ణయాన్ని ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని వివరణ కోరింది.. ఈ నోటీసుల్ని సురేష్ ప్రొడక్షన్స్ సుప్రీంకోర్టులో సవాల్ చేయగా విచారణ జరిగింది. సుప్రీం కోర్టు జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది.

విశాఖపట్నంలో రామానాయుడు స్టూడియో కోసం 34.44 ఎకరాల భూమిని కేటాయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ భూమిలో 15.17 ఎకరాలను ఇతర అవసరాల కోసం ఉపయోగిస్తామని రామానాయుడు స్టూడియో కోరింది.. గత ప్రభుత్వం అనుమతిని ఇచ్చింది. ఆ వెంటనే స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. జనసేన పార్టీ మూర్తి యాదవ్ గత ప్రభుత్వ హయాంలో నిర్ణయంపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఈ భూములను స్టూడియో కోసం ఉపయోగించాలని ఆదేశించిన సుప్రీం కోర్టు.. లేఅవుట్ సాగించే అమ్మకాలపై స్టే విధించిన సంగతి తెలిసిందే. గత నెలలో విశాఖపట్నంలోని రామానాయుడు స్టూడియోకు కలెక్టర్ నోటీసులు జారీ చేశారు. రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని.. ఆ తర్వాత చర్యలు ఉంటాయని నోటీసుల్లో పేర్కొన్నారు. రామానాయుడు స్టూడియో నిర్మాణం కోసం ప్రభుత్వం 34 ఎకరాలు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ భూమిలో 15.17 ఎకరాలను హౌసింగ్ లేఅవుట్ కోసం మార్పు చేయాలని సంబంధిత యాజమన్యం కోరిందని.. ఇది నిబంధనలకు విరుద్ధమని నోటీసులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ భూమిని ఇతర అవసరాల కోసం ఉపయోగిస్తే.. ఆ భూముల్ని రద్దు చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం చర్యలకు సిద్ధమయ్యారు.. అందుకే కలెక్టర్ నోటీసులు జారీ చేశారు. తాజాగా ఏపీ ప్రభుత్వం జారీ చేసిన నోటీసులపై సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. అక్కడ కూడా ఊరట దక్కలేదు. సురేష్ ప్రొడక్షన్స్ ఏపీ హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉందంటున్నారు.

### ఈ పిల్లలకి నెలకు రూ.4 వేలు ఇస్తారు..

## దరఖాస్తు చేసోక్కండి

**ఆంధ్రప్రదేశ్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీలో చిన్నారులకు తీపికబురు చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా అనాథ చిన్నారులకు నెలకు రూ.4 వేల అందించే మిషన్ వాత్సల్య పథకానికి నిధులు విడుదల చేసింది. ఈ మేరకు మిష్ వాత్సల్య కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.19.12 కోట్లు కేటాయించింది.. 2025-26 మొదటి త్రైమాసికం చెల్లింపుల కోసం ఈ నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మిషన్ వాత్సల్య కేంద్ర ప్రభుత్వ పథకంకాగా.. లబ్ధిదారుల ఎంపిక రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది. ఈ పథకం నిధుల కోసం కేంద్రానికి సిఫార్సు చేయాల్సి ఉంటుంది. ఈ మిషన్ వాత్యల్య పథకానికి సంబంధించి ప్రాథమికంగా దరఖాస్తుల పరిశీలన కూడా జిల్లా, రాష్ట్ర స్థాయిలోనే జరుగుతుంది. రాష్ట్రంలో 'తల్లిదండ్రులను కోల్పోయినా.. తల్లి లేదా తండ్రి లేకున్నా, విడాకులు తీసుకున్న, కుటుంబాన్ని వదిలేసిన తల్లిదండ్రుల పిల్లలు, ప్రాణాంతక వ్యాధులు, ప్రకృతి వైపరీత్యాలకు, అక్రమ రవాణా, దాడులకు గురైన పిల్లలు అర్హులు'గా గుర్తిస్తారు. 18 ఏళ్ల వరకు ప్రతి నెలా రూ.4 వేల చొప్పున ప్రభుత్వం సాయం అందిస్తుంది. ఈ పథకం కింద ఆరు నెలలకు ఒకసారి, మూడు నెలలకు ఒకసారి నిధుల్ని విడుదల చేస్తారు. ఈ పథకానికి అర్హుల విషయానికి వస్తే.. వితంతువు లేదా విడాకులు తీసుకున్న తల్లి పిల్లలు.. తల్లిదండ్రులను కోల్పోయి, ఇతరుల వద్ద నివసిస్తున్న అనాథలు.. ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న తల్లిదండ్రుల బిడ్డలు.. పోషించే స్థోమతలేని తల్లిదండ్రుల పిల్లలు.. బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం సంరక్షణ ఆదరణ అవసరమైనవారు.. బాలకార్మికులు, బాల్యవివాహాలు, అక్రమరవాణాకు గురైనవారు.. హెచ్ఐవీ బాధితుల పిల్లలు, వికలాంగులు, తప్పిపోయిన లేదా పారిపోయిన, యాచక, వీధుల్లో నివసిస్తున్న, హింసకు గురైన లేదా దుర్వినియోగం చేయబడిన, దోపిడీకి గురైన చిన్నారులు.. అనాథాశ్రమాల్లో ఉంటూ మద్దతు పునరావాసం అవసరమైన పిల్లలు ఈ పథకానికి అర్హులు.

అలాగే ఈ పథకం కోసం దరఖాస్తు చేసేవారి కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.72 వేలు, పట్టణ ప్రాంతాలవారికి రూ.98 వేలు మించకూడదు. తల్లికి వందనం వంటి పథకం వర్తించేవారు అనర్హులు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అంగన్‌వాడీ పరిధిలో కార్యకర్తలు మిషన్ వాత్సల్య పథకం గురించి విస్తృతంగా ప్రచారం చేసి.. అర్హత ఉన్న చిన్నారులను గుర్తించి నమోదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. క్రమం తప్పకుండా యాప్ ద్వారా సమాచారాన్ని నమోదు చేయాలని కూడా చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం గురించి తెలియని వారు చాలామంది ఉంటారని.. ఒకవేళ ఎవరైనా అనాథ పిల్లలు ఉంటే.. వారికి ఈ పథకం గురించి చెప్పి దరఖాస్తు చేసుకునేలా చూడాలని కోరుతున్నారు.

# నవ్యాంధ్ర ప్రగతి రథ సారథి.. అనుకూలతలు, సవాళ్లు..

**కార్మికులు, ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దక్కుతాయి. అమరావతిలో ఏర్పాటు చేసే ఫైనాన్స్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీల ద్వారా కంపెనీలను ఆకర్షించాలని ప్రభుత్వ ప్రణాళిక. ఇవి ఏర్పాటైతే సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, డేటా అనలిస్ట్‌లు, సైబర్ సెక్యూరిటీ నిపుణులకు డిమాండ్ పెరుగుతుంది.**



**అమరావతి:** నవ్యాంధ్రకు నవోదయం.. ఆంధ్రుల కలల రాజధాని అమరావతి తిరిగి పురుడు పోసుకుంది. అనేక సవాళ్లు, పోరాటాల మధ్య అమరావతి పునరుజ్జీవం పొందింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి నిర్మాణ పనులు పునః ప్రారంభమయ్యాయి. కోట్ల మంది ప్రజల రాజధాని కలను, యువత ఆశలను నెరవేరుస్తూ నవ్యాంధ్ర ప్రగతి రథానికి అమరావతి సారథిగా మారనుంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి బాటలు వేయనుంది. ఏపీ రాజధాని అమరావతి పునఃప్రారంభోత్సవం వేళ..

అమరావతి.. ఆంధ్ర ప్రజల నవ ప్రభాత కాంతి.. చెదిరిన స్వప్నం తిరిగి సాకారమవుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని తిరిగి పురుడు పోసుకుంటోంది. ఏదీ నీ రాజధాని అనే వెక్కిరింపులకు, హేళనలకు ఇక కాలం చెల్లింది. గత కొన్నేళ్లుగా నిశ్శబ్దం, నిరాశతో నిండిన ఆ ప్రాంతం.. ఇప్పుడు నవ్యాంధ్ర ప్రగతి రథానికి సారథి కానుంది. రాజధాని కలలు భగ్నమై, రైతుల త్యాగం వృథాగా మారిన ఆ రోజులు., ఇప్పుడు గతం తాలుకూ గురుతులుగా మారనున్నాయి. అమరావతి మళ్లీ జీవం పోసుకుంటున్న ఈ తరుణంలో.. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలకు ఊపిరిపోసే ఆ క్షణం, ఒక కొత్త ప్రభాతంలా ఉదయించనుంది.

అమరావతి కేవలం ఒక నగరం కాదు.. వేల మంది రైతుల త్యాగాలకు, వారి కలలకు ప్రతిరూపం. సొంత భవిష్యత్తు గురించి ఆలోచించకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసం తమ జీవనాధారాన్ని త్యాగం చేసి.. "మా భూమి, మా సంతానానికి కాదు, రాష్ట్ర భవిష్యత్తుకు," అని గర్వంగా చెప్పిన రైతులు, వారి గుండెల్లోని నమ్మకం, అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా చూడాలనే వారి కల, ఇప్పుడు నిజం కానుంది. నిరాశ నుంచి నవోదయం వైపు అమరావతి అడుగులు వేయనుంది. ప్రపంచ స్థాయి సౌకర్యాలతో, ఆధునిక సాంకేతికతతో, పర్యావరణ సమతుల్యతతో నిర్మితం కావాలని కలలు కన్న అమరావతి, ఇప్పుడు ఆ కలను సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. గతంలో ప్రారంభమైన ఐకానిక్ భవనాలు, సెక్రటేరియట్, హైకోర్ట్, లెజిస్లేచర్ భవనాలు మళ్లీ జీవం పోసుకుంటున్నాయి.

అమరావతి అంటే రాజధాని ప్రాంత రైతుల ఆకాంక్షలు మాత్రమే కాదు.. కోట్లాది మంది ఆంధ్ర ప్రజల స్వప్నం. ఆంధ్రప్రదేశ్ యువత పొట్టకూటి కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లే బాధల నుంచి విముక్తి కలిగించేలా.. అమరావతిని ఒక ఆధునిక, ఉద్యోగ అవకాశాలతో నిండిన నగరంగా చూడాలని కలలు కంటోంది. అలా రైతుల త్యాగంతో, యువత ఆశలతో, ప్రజల కలలతో నిర్మితమవుతున్న అమరావతి.. కేవలం నగరం, రాజధాని మాత్రమే కాదు.. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గుండె చప్పుడు..

**అమరావతి అనుకూలతలు..**

అమరావతి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, ఉద్యోగ సృష్టికి, ఆధునిక జీవన శైలికి పునాది కానుంది. 65,000 కోట్ల వ్యయంతో, అంతర్జాతీయ ఆర్థిక సహకారంతో, అమరావతి మొదటి దశ నిర్మాణం 2028 నాటికి పూర్తవుతుందని అంచనా. 217.23 చ.కి.మీ విస్తీర్ణంలో విజయవాడ-గుంటూరు మధ్య నిర్మితమవుతున్న అమరావతి కోసం ప్రపంచ బ్యాంక్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ , హడ్కో వంటి సంస్థల నుంచి ఆర్థిక సహకారం అందుతోంది. అంతర్జాతీయ సంస్థల సహకారం కారణంగా అమరావతి దేశీయ, విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించే అవకాశం ఉందని నిపుణులు చెప్తున్నారు. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా ఐటీ, ఫైనాన్స్, ఉత్పాదక రంగాల్లో పెట్టుబడులు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.

అమరావతి మొదటి దశలో భాగంగా 45,000 కోట్ల విలువైన పనులు చేపడుతున్నారు. రోడ్లు, ఇళ్లు, ఆసుపత్రులు, విద్యా సంస్థల నిర్మాణం జరుగుతోంది. ఈ పనులు నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించి.. స్థానిక వ్యాపారాలకు ఊతమిస్తాయని ఆర్థిక నిపుణుల అంచనా. అమరావతిలో ఐకానిక్ భవనాలతో పాటుగా టూరిజం స్పాట్‌లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆలోచన. అదే జరిగితే పర్యాటక రంగంతో పాటుగా హెూటళ్లు, రెస్టారెంట్లు, రిటైల్ వంటి సేవల రంగం కూడా వృద్ధి చెందుతుంది. అమరావతి పూర్తి అయితే 15 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తుందని, 35 లక్షల మందికి నివాసం కల్పిస్తుందని అంచనా. శాసనసభ, హైకోర్ట్, సెక్రటేరియట్ సహా పలు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వీటి కారణంగా కార్మికులు, ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దక్కుతాయి. అమరావతిలో ఏర్పాటు చేసే ఫైనాన్స్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీల ద్వారా కంపెనీలను ఆకర్షించాలని ప్రభుత్వ ప్రణాళిక. ఇవి ఏర్పాటైతే సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, డేటా అనలిస్ట్‌లు, సైబర్ సెక్యూరిటీ నిపుణులకు డిమాండ్ పెరుగుతుంది. ఇక అమరావతిలో ఇప్పటికే అమృత యూనివర్సిటీ వంటి విశ్వవిద్యాలయాలు ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. పర్ష్యూ వంటి సంస్థలు కూడా రానున్నాయి. వీటి ద్వారా మరిన్ని ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది. అమరావతి చారిత్రకంగా బౌద్ధ కేంద్రంగా, శాతవాహన రాజధానిగా ప్రసిద్ధి చెందింది, ఇది సాంస్కృతిక గుర్తింపును ఇవ్వటమే కాకుండా.. పర్యాటక అభివృద్ధికి ఈ చారిత్రక నేపథ్యం ఉపయోగపడుతుంది.

**అమరావతి ముందున్న సవాళ్లు**

అమరావతి రాజధాని నిర్మాణంతో అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ.. కొన్ని సవాళ్లు కూడా ప్రభుత్వం ముందు ఉన్నాయి. రాజధాని నిర్మాణానికి వేల ఎకరాల భూమి అవసరం. ఇప్పటికే 33 వేల ఎకరాలను భూసమీకరణ చేశారు. అమరావతి

**లక్ష కోట్ల రూపాయలు అవసరమ వుతాయని అంచనా. రాజధాని నిర్మాణానికి ప్రజల సొమ్ము రూపాయి కూడా వెచ్చించమని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ.. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఒత్తిడి పెంచే అవకాశాలు ఉన్నాయి. అలాగే కేంద్రం నుంచి రాజధాని నిర్మాణానికి సరైన సహకారం, సరైన సమయంలో రాకపోతే అమరావతి నిర్మాణం పనులు జాప్యం అయ్యే అవకాశం ఉంది. అలాగే ఏపీలోని రాజకీయ పరిస్థితులు కూడా అమరావతిపై అనిశ్చితి నెలకొనేలా చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమరావతిపై వైసీపీ వైఖరి ఎలా ఉంటుందనేదీ ప్రాధాన్యం సంతరించుకుంది.**

ఎయిర్‌పోర్టు , అమరావతి ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ సిటీ వంటి నిర్మాణాల కారణంగా అదనపు భూమి కావాల్సి ఉందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇన్ని వేల ఎకరాల భూములను ఇచ్చిన రైతులకు పరిహారం, కౌలు చెల్లింపులు, పునరావాసం వంటి విషయాల్లో సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది. అమరావతి నిర్మాణానికి భారీగా నిధులు అవసరం ఉంది.

ఇక కృష్ణా నది ఒడ్డున అమరావతి నిర్మాణం వల్ల వరద ముంపు, పర్యావరణ సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. అయితే రిజర్వాయర్లు, ఇతరత్రా నిర్మాణాలతో అమరావతిని వరద ముంపు లేని నగరంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం చెప్తోంది. ఇక సారవంతమైన వ్యవసాయ భూములను అమరావతి రాజధాని కోసం వినియోగించడం వలన ఆహార ఉత్పత్తిపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని కొంతమంది వాదన. సవాళ్లను అధిగమించి, రాజధాని అమరావతి నిర్మాణం పూర్తి చేసుకుంటే.. ఏపీ ప్రజల రాజధాని కోరిక తీరినట్టే..

## ఈ రూట్‌లోనే, పెగ్ మార్కింగ్ పూర్తి..

**అమరావతి:** కేంద్రం సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిలో రైల్వే లైన్ పనులను వేగవంతం చేస్తోంది. ఎర్రుపాలెం-నంబూరు రైల్వే లైన్‌కు భూసేకరణ వేగంగా జరుగుతోంది. ఇప్పటికే 12 గ్రామాల్లో మార్కింగ్ పూర్తయింది. మొదటి దశలో ఎర్రుపాలెం నుండి అమరావతి వరకు 27 కిలోమీటర్ల మేర పనులు చేపట్టనున్నారు. మొత్తం 56.53 కి.మీ మేర రైల్వే లైన్ నిర్మాణం కానుంది. దీనికి కేంద్రం రూ.2,047 కోట్లు ఖర్చు చేస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సాయంతో అమరావతి పనుల్ని పరుగులు పెట్టించే పనిలో ఉంది. కేంద్రం ఇప్పటికే నిధులు కేటాయించగా.. అమరావతికి కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు సంబంధించి గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. తాజాగా అమరావతి మీదుగా నిర్మిస్తున్న కొత్త మార్గం (ఎర్రుపాలెం-నంబూరు రైల్వే లైన్)కు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేశారు. ఈ రైల్వే లైన్‌లో ఇప్పటికే 12 గ్రామాల పరిధిలో క్షేత్రస్థాయిలో రైల్వే లైన్ వెంబడి వేసే మార్కింగ్ (పెగ్ మార్కింగ్)ను పూర్తిచేశారు అధికారులు. ముందుగా ఈ రైల్వే లైన్‌లో ఎన్టీఆర్ జిల్లా పరిధితోపాటు తెలంగాణలోని ఎర్రుపాలెం మండల పరిధిలో భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఈ భూసేకరణ ప్రక్రియ అనంతరం ఎర్రుపాలెం నుంచి అమరావతి వరకు 27 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ మొదటి దశ పనులు చేపట్టనున్నారు.



ఈ కొత్త రైల్వే లైన్ మొత్తం 56.53 కి.మీ ఉండగా.. 8 మండలాల్లోని 22 గ్రామాల పరిధిలో భూ సేకరణ చేపట్టారు. ఏపీలోని గుంటూరు జిల్లాల్లో 199.43 ఎకరాలు, ఎన్టీఆర్ జిల్లాలో 334.62 ఎకరాలు, పల్నాడు జిల్లాలో 333.95 ఎకరాలు, తెలంగాణలోని ఖమ్మం పరిధి ఎర్రుపాలెం మండలంలో 24.24 ఎకరాలు సేకరిస్తున్నారు. ఈ రైల్వే లైన్‌కు సంబంధించి అవసరమైన భూమిలో ప్రైవేటు భూములు 741.8 ఎకరాలు, ప్రభుత్వ భూములు 98.2 ఎకరాలు, ఇనాం భూములు 52.01 ఎకరాలు ఉన్నట్లు గుర్తంచారు. భూసేకరణ కొలిక్కి వచ్చిన చోట రైల్వేశాఖ త్వరలోనే పరిహారం డబ్బులు డిపాజిట్ చేయనుంది.

గుంటూరు జిల్లా పరిధిలోని అమరావతి, తుళ్లూరు, తాడికొండ, పెదకాకాని మండలాల్లోని కొన్ని గ్రామాల్లో భూ సేకరణకు ఇబ్బందులు ఎదురయ్యాయి. స్థానిక రైతుల నుంచి అభ్యంతరాలు ఉండటంతో.. ఇక్కడ ఈ రైల్వే లైన్ పెగ్ మార్కింగ్ ప్రక్రియ జరగలేదు. ఈ మేరకు రెవెన్యూ అధికారులు రైతులతో చర్చలు జరిపి.. ఈ ప్రక్రియ మొత్తం ఓ కొలిక్కి వచ్చాక అక్కడా పెగ్ మార్కింగ్ పూర్తిచేయనున్నారు. ఈ రైల్వే ప్రాజెక్టుకు మొత్తంగా కేంద్రం రూ.2,047 కోట్లు వెచ్చిస్తోంది. 'ఏపీలోని తుళ్లూరు మండలంలోని వడ్డమాను, మోతడక. తాడికొండ మండలంలోని పెదపరిమి, తాడికొండ, కంతేరు. పెదకాకాని మండలంలోని కొప్పురావూరు, పెదకాకాని. పల్నాడు జిల్లాలోని అమరావతి మండలంలో వైకుంఠపురం, ఎండ్రాయి, కర్లపూడి.ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలంలోని గూడెం మాధవరం, పెద్దాపురం, అల్లూరు, చెన్నారావుపాలెం, జుజ్జూరు, నరసింహారావుపాలెం. కంచికచర్ల మండలంలోని గొట్టుముక్కల, పరిటాల. ఇబ్రహీంపట్నం మండలంలోని చిలుకూరు, దాములూరు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలోని ఎర్రుపాలెం, కేసిరెడ్డిపల్లి' ఈ కొత్త రైల్వే లైన్ వెళ్లే మండలాలు అందులోని గ్రామాలుగా ఉన్నాయి.

## 5 కోట్ల ఆంధ్రుల ప్రజల కల సాకారం కాబోతున్న వేళ..

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో మరో మహెూన్నత ఘట్టం నేడు ఆవిష్కృతం కాబోతోంది.. ఐదు కోట్ల ఆంధ్రుల కల సాకారం కాబోతోంది. ఆంధ్రుల ఆశగా, ఆకాంక్షగా ఉన్న అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ వేడకకు అంతా సిద్ధమైంది. ఇవాళ ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగానే అమరావతి పునర్నిర్మాణం మొదలు కానుంది.. ఇది రాష్ట్ర చరిత్రలో నవశకం. వెలగపూడిలో 'అమరావతి పునఃప్రారంభం' పేరుతో ఈ వేడుకను ఏర్పాటు చేశారు. ప్రధాని మోదీ రాష్ట్రంలో రూ. 1.07 లక్షల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.



'నాగాయలంకలో రూ.1,460 కోట్లతో క్షిపణి పరీక్షా కేంద్రం ఏర్పాటు. ముద్దనూరు నుంచి హిందూపురం వరకు జాతీయ రహదారి-716ను రూ.1,020 కోట్లతో 57 కి.మీ. మేర నాలుగు వరుసలుగా విస్తరణ. ముద్దనూరు-బి.కొత్తపల్లి మధ్య ఈ పనులు జరుగుతాయి. ఇదే హైవేలో గోరంట్ల నుంచి హిందూపురం వరకు రూ.809 కోట్లతో 34 కి.మీ. నాలుగు వరుసలుగా విస్తరణ. తెలంగాణలో కల్వకుర్తి నుంచి ఏపీలో నంద్యాల మీదుగా జమ్మలమడుగు వరకు ఉన్న ఎన్‌హెచ్-167కె లో నంద్యాల నుంచి కర్నూలు, కడప సరిహద్దు వరకు 62 కి.మీ. మేర రూ.692 కోట్లతో రెండు వరుసలుగా విస్తరణ. మైదుకూరు నుంచి సింగరా యకొండ వరకు ఉన్న ఎన్‌హెచ్-167బిలో ముదిరెడ్డిపల్లె నుంచి కడప, నెల్లూరు సరిహద్దు వరకు 36 కి.మీ. మేర రూ.279 కోట్లతో రెండు వరుసలు గా విస్తరణ. కోల్‌కతా-చెన్నై ఎన్‌హెచ్‌లో రణస్థలం పట్టణ పరిధిలో రూ.252 కోట్లతో 5 కి.మీ. మేర ఆరు వరుసలుగా విస్తరణ. హైదరా బాద్-బెంగళూరు హైవేలో శ్రీసత్యసాయి జిల్లాలోని ఎర్రమంచి, గుడిపల్లి గ్రామాల వద్ద రూ.124 కోట్లతో ఆర్వోబీ నిర్మాణానికి శంకుస్థాపన' పనులకు శ్రీకారం చుడతారు.

జమ్మలమడుగు-ప్రొద్దుటూరు మార్గంలో రైల్వే క్రాసింగ్ వద్ద రూ.68 కోట్లతో నిర్మించిన ఆర్వోబీ. పుంగనూరు పట్టణ పరిధిలో 10 కి.మీ. మేర రూ.41 కోట్లతో విస్తరించి న నేషనల్ హైవే. రేణిగుంట-నాయుడుపేట మధ్య రూ.2,510 కోట్లతో 57 కి.మీ. మేర ఆరు వరుసల తో విస్తరించిన జాతీయ రహదారి. విశాఖలోని కాన్వెంట్ జంక్షన్ నుంచి పోర్టు కనెక్టివిటీకి రూ.50 కోట్లతో 4 కి.మీ. మేర నాలుగు వరుసలుగా విస్తరించిన పనులు'కు శ్రీకారం చుట్టనున్నారు ప్రధాని. అమరావతిలో జరిగే కార్యక్రమానికి వెలగపూడిలో దాదాపు 276 ఎకరాల్లో సభా ప్రాంగణాన్ని సిద్ధం చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి దాదాపు 5 లక్షల మంది వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రజల కోసం 35 గ్యాలరీలు ఏర్పాటు చేశారు. ఎక్కడా తొక్కిసలాట జరగకుండా బారికేడ్లు పెట్టారు. ప్రతి గ్యాలరీలో వేదిక కనిపించేలా ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా వాటర్ ప్రూఫ్ షెడ్లు వేశారు. ఉక్కపోత నుంచి ఉపశమనం కోసం కూలర్లు పెట్టారు. ఎండ వేడిమిని దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్యాలరీలో తాగునీరు, మజ్జిగ అందిస్తారు. ముఖ్యమైన వ్యక్తుల కోసం ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశారు. సాధారణ ప్రజల కోసం మిగిలిన ప్రాంతాన్ని కేటాయించారు. భద్రత కోసం 6,500 మంది సిబ్బందిని నియమించారు. పర్యవేక్షణ కోసం 37 మంది అధికారులను నియమించారు.

వాహనాల పార్కింగ్ కోసం సుమారు 256 ఎకరాలను కేటాయించారు. ప్రముఖుల వాహనాలను నిలిపేందుకు వేదిక పక్కనే పార్కింగ్ ఏర్పాటు చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే వారు సభా ప్రాంగణానికి చేరుకునేందుకు 11 మార్గాలను ఏర్పాటు చేశారు.

## సముద్రపు 'నాచు' సాగుతో లాభాలు...



**మన దేశంలో వీటిని ఐస్‌క్రీమ్స్, కాస్మెటిక్స్‌లో వాడుతున్నారు. అయితే సీవీడ్‌ను నేరుగా తినలేని వాళ్ల కోసం ప్రత్యేకంగా సీఐఎఫ్‌టీ వాళ్ళు బిస్కెట్లు, పాస్తా, నూడుల్స్, సూప్ పౌడర్స్ వంటివి కూడా తయారు చేస్తున్నట్లు చెబుతున్నారు. యోగర్ట్ (పెరుగు) రూపంలో, ద్రాక్షతో కలిపిన జ్యూస్‌లు తయారు చేస్తున్నారట.**

**విశాఖ:** సముద్రపు నాచుని తేలిగ్గా తీసుకోవద్దు.. ఇది చాలా విలువైనది. జపాన్, చైనాలో దీనిని ఆహారంగా తీసుకుంటారు. ఇప్పుడు మన ఆంధ్రప్రదేశ్‌లోనూ దీనికి ప్రాధాన్యత పెరుగుతోంది. ఈ నాచును శాస్త్రవేత్తలు దీనిని పోషకాల నిధి అంటున్నారు. మందులు, ఎరువులు, పశువుల దాణాగా ఉపయోగిస్తున్నారు. బిస్కెట్లు, పాస్తా, నూడుల్స్ కూడా తయారు చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో దీని సాగు మొదలైంది. ఈ నాచుతో ఎన్నో లాభాలున్నాయి, తెలుసుకుంటే ఆశ్చర్యపోతారు!

సముద్రపు నాచు (సీవీడ్) కదా లైట్ తీసుకోవద్దు.. ఇది చాలా కాస్ట్లీ గురూ. అక్కడెక్కడో జపాన్, చైనా వంటి దేశాల్లో నాచును ఆహారంగా తీసుకుంటారని మనం వినుంటాం. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా సముద్రపు నాచుకు ప్రాధాన్యం పెరుగుతోంది.. ఈ నాచును పోషకాల నిధిగా అభివర్ణిస్తున్నారు శాస్త్రవేత్తలు. ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ పెరగడంతో సీవీడ్‌తో మందుల తయారీ, ఎరువులుగా, చేపలకు కోళ్లకు దాణాగా.. కొన్ని రకాల నాచును ఏకంగా బిస్కెట్లు, పాస్తా, నూడుల్స్ తయారు చేస్తున్నారట. కేంద్రం కూడా అవగాహన కల్పించడంతో పాటుగా కేంద్రం 'పీఎం యోజన' కింద సీవీడ్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. దీంతో ఏపీలోని పలు జిల్లాల్లో ఈ సముద్రపు నాచును సాగు చేస్తున్నారు.

విశాఖలోని సీఐఎఫ్‌టీ గత ఐదేళ్లుగా దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. సీవీడ్‌లో గ్రేసిలేరియా, కప్పాఫైకస్, ఉల్వా, సర్గాస్సమ్ అనే రకాలు ముఖ్యమైనవి. ఇవి ఆకుపచ్చ, ఎరుపు, మట్టి రంగుల్లో ఉంటాయి. మన దేశంలో వీటిని ఐస్‌క్రీమ్స్, కాస్మెటిక్స్‌లో వాడుతున్నారు. అయితే సీవీడ్‌ను నేరుగా తినలేని వాళ్ళ కోసం ప్రత్యేకంగా సీఐఎఫ్‌టీ వాళ్ళు బిస్కెట్లు, పాస్తా, నూడుల్స్, సూప్ పౌడర్స్ వంటివి కూడా తయారు చేస్తున్నట్లు చెబుతున్నారు. యోగర్ట్ (పెరుగు) రూపంలో, ద్రాక్షతో కలిపిన జ్యూస్‌లు తయారు చేస్తున్నారట. అక్కడితో ఆగకుండా ఇటీవల 'సీ వీడ్ ఫిల్మ్' కూడా తయారు చేశారు.. వస్తువుల ప్యాకింగ్ కోసం దీనిని ఉపయోగించవచ్చు.

తూర్పుగోదావరి జిల్లాలో కరవాక-తూర్పుపాలెంతో పాటూ మరికొన్ని గ్రామాల్లో సముద్ర తీర ప్రాంతంలో నాచును తీసుకొచ్చి చెరువుల్లో పెంచుతున్నారు. ఇలా రాష్ట్రంలోనే మొదటిసారి ప్రయోగం చేస్తున్నారు. మూడు రకాల నాచు బాగా పెరుగుతుండ టంతో ఈ సాగును మరింత విస్తరించాలని చూస్తున్నారు. దీని ద్వారా ఆదాయం పెంచడంతో పాటు ఉపాధి అవకాశాలకు మెరుగవుతాయంటున్నారు. సముద్ర తీరంలోని చెరువుల్లో కప్పాఫైకస్, గ్రాసిలేరియా ఎడ్యులిస్, గ్రాసిలేరియా సాలికోర్నియా వంటి మూడు రకాల నాచును సాగు చేస్తున్నారు. ఈ నాచు గోధుమ, ఆకుపచ్చ, ఎరుపు, నలుపు రంగుల్లో ఉంటుంది.. వీటిలో మెగ్నీషియం, ఇనుము, జింక్ వంటి పోషకాలు.. విటమిన్ ఎ, బి, సి, కె కూడా ఉన్నాయంటున్నారు. ఈ నాచును వ్యవసాయంలో సేంద్రియ ఎరువుగా వాడవచ్చు అంటున్నారు. అలాగే పశువులకు గ్రాసంగా.. చేపలు, కోళ్లకు దాణాగా కూడా ఉపయోగపడుతుందని.. ఆరోగ్య సమస్యలను నయం చేయడంలో కూడా సహాయపడుతుందని చెబుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 9 తీర మండలాలు ఉంటే.. 93 కిలోమీటర్ల మేర తీరం ఉంది. అందుకే ఈ ప్రాంతంలో నాచు సాగును పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. రాబోయే నాచు ఉత్పత్తులకు భవిష్యత్తులో మంచి గిరాకీ ఉంటుందని భావిస్తున్నారు.. అందుకే ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసి ఆదాయం, ఉపాధి పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. 150 కిలోల నాచును సాగు చేయడం ద్వారా 2 టన్నుల వరకు ఉత్పత్తి చేశామంటున్నారు.

## గుడి తలుపులు తెరిచిన పూజారి.. అక్కడి సీన్ చూడగానే..

కృష్ణా: జిల్లా పామర్రులో ఓ ఆలయంలో చోరీ జరిగింది. పామర్రు మండలంలోని అడ్డాడలో ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయంలో చోరీ జరిగింది. ఆలయ తాళాలు పగలగొట్టిన దొంగలు.. లోనికి ప్రవేశించి అందినకాడికి దోచుకెళ్లారు. హుండీ తాళాలు పగలగొట్టి చోరీ చేశారు. ఉదయాన్నే గుడికి వచ్చిన పూజారి.. తలుపులు తెరచి చూడగానే చోరీ జరిగిన విషయం తెలిసింది. దీంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆలయంలో చోరీ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నారు.

రోజురోజుకూ చోరీలు, దొంగతనాలు పెరిగిపోతున్నాయి. ఇన్ని రోజులు శివారు ప్రాంతాల్లోని ఇళ్లను టార్గెట్ చేస్తూ వచ్చిన దొంగలు.. ఇప్పుడు గుళ్లను టార్గెట్ చేస్తున్నారు. దీంతో ఆలయాలలో చోరీల ఘటనలు ఈ మధ్య కాలంలో పెరిగిపోతున్నాయి. ఆలయాల వద్ద కొరవడిన నిఘా.. దొంగలకు మంచి అవకాశంగా మారుతోంది. సీసీ కెమెరాలను ఏమార్చి, ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్నారు. దేవుళ్ల నగలు, ఆభరణాలు, హుండీలు మాయం చేస్తున్నారు. ఇలాంటి ఘటనే కృష్ణా జిల్లాలో చోటుచేసుకుంది.

కృష్ణా జిల్లా పామర్రు మండలం అడ్డాడలోని ఓ ఆలయంలో చోరీ జరిగింది. స్థానికంగా ఉన్న రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో దొంగతనం జరిగింది. తాళాలు పగలగొట్టి ఆలయంలోకి ప్రవేశించిన దొంగలు.. ఆలయంలో అందినకాడికి దోచుకునిపోయారు. అయితే ఉదయాన్నే పూజారి గుడి తలుపులు తీసి చూడటంతో.. ఈ చోరీ వ్యవహారం తెలిసింది. హుండీ తాళాలు, గర్భగుడి తాళాలు పగల గొట్టి ఉండటం చూసిన ఆలయ పూజారి చూసి షాక్ అయ్యారు. వెంటనే పోలీసులకు దొంగతనం జరిగిన విషయాన్ని చేరవేశారు. అయితే ఆలయంలో ఏయే వస్తువులు చోరీ అయ్యాయనే సంగతిపై ఇంకా క్లారిటీ లేదు.

దర్శనానికి వచ్చి తిరిగి వెళ్తుండగా ప్రమాదం

మరోవైపు పెనుగంచిప్రోలు తిరుపతమ్మ దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రమాదం జరిగింది. వాహనం బోల్తా పడటంతో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. కృష్ణా జిల్లా మోపిదేవి మండలం వెంకటాపురానికి చెందిన భక్తులు బుధవారం తిరుపతమ్మ అమ్మవారి దర్శనం కోసం టాటా ఏస్ వాహనంలో వచ్చారు. దర్శనం అనంతరం స్థానికంగా ఉన్న గార్డెన్‌లో భోజనాలకు వెళ్తున్నారు.

ఈ సమయంలో వీరి వాహనం ప్రమాదానికి గురైంది. టాటా ఏస్ వాహనం మునేరు వంతెన దాటిన తర్వాత అదుపు తప్పింది. దీంతో టాటా ఏస్ వాహనంలో ఉన్న 12 మంది సిమెంట్ రోడ్డుపై పడిపోయారు. దీంతో 12 మందికి గాయాలయ్యాయి. అయితే ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన వారిని మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలించారు. ఈ ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## రూ.2 లక్షల జీవిత బీమా..



ఉపాధి హామీ కూలీలకు ఏపీ ప్రభుత్వం ఊరట నిచ్చే నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ఉపాధి హామీ కూలీలకు ప్రమాద బీమా కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. వీరికి ప్రధానమంత్రి జీవిత బీమా కల్పించింది. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఉపాధి హామీ కూలీలను ఇకపై ఉపాధి హామీ శ్రామికులుగా పిలవాలని పవన్ కళ్యాణ్ సూచించారు. పని ప్రదేశంలో వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షల జీవిత బీమా అందించనున్నట్లు తెలిపారు. అలాగే పని ప్రదేశంలో ఏదైనా ప్రమాదం జరిగితే వారికి అందించే పరిహారం మొత్తాన్ని కూడా రూ.50 వేల నుంచి రూ.2 లక్షలకు పెంచినట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో ఎస్‌బీఐతో ఏపీ పంచాయతీరాజ్ అధికారులు ఒప్పందం చేసుకున్నారు.

కార్మికుల దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పవన్ కళ్యాణ్.. ఉపాధి హామీ శ్రామికులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. వారి కష్టాలను, బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్రం, దేశానికి ఒక వరమని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. ఉపాధి హామీ పథకం రాష్ట్రాభివృద్ధికి వెన్నెముకగా మారిందని పవన్ అన్నారు. ఉపాధి హామీ పథకం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 75 లక్షల 23 వేల మంది సొంతూర్లలోనే ఉపాధి పొందుతున్నారని పవన్ కళ్యాణ్ వివరించారు. రక్తం ధారపోసి పనిచేసేవారు లేకపోతే ఏ నిర్మాణం జరగదని.. అందుకే ఇకపై ఉపాధి హామీ కూలీలని కాకుండా ఉపాధి హామీ శ్రామికులుగా పిలుద్దామని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఇకపై ప్రభుత్వం, అధికారులే కాకుండా మీడియా కూడా ఉపాధి కూలీలని కాకుండా ఉపాధి శ్రామికులుగా పిలవాలని విజ్ఞప్తి చేశారు.

మరోవైపు ఎండ తీవ్రత కారణంగా చాలా మంది ఉపాధి శ్రామికులు ఇబ్బందులు పడుతున్నారని పవన్ కళ్యాణ్ అన్నారు. ఉపాధి శ్రామికులు ఉదయం 11 గంటల్లోపు పనులు పూర్తి చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఒకవేళ పనులు పెండింగ్‌లో ఉంటే సాయంత్రం నాలుగు తర్వాత చేసేలా చూడాలని సూచించారు. ఉపాధి హామీ పనులు చేసే ప్రాంతాల్లో నీడ కోసం చిన్న పాకలు ఏర్పాటు చేయాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఉపాధి శ్రామికుల ప్రమాద బీమా కోసం స్టేట్ బ్యాంక్‌తో ఒప్పందం చేసుకున్నట్లు వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశకత్వం, చంద్రబాబు నాయకత్వంలో ఉపాధి హామీ శ్రామికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు.

# అమరావతి ఆహ్వాన పత్రిక మారింది.. ఆయన పేరు..



**కొత్తగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరును అమరావతి ఆహ్వాన పత్రికలో చేర్చారు. పైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరు, ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరుతో పాటుగా.. దిగువన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరును చేర్చారు. ఇక ఈ ఆహ్వాన పత్రికలను అందించి అతిథులను, రాజకీయ ముఖ్యులను అమరావతి పునఃప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్నారు.**

అమరావతి: పునఃప్రారంభోత్సవానికి ముహూర్తం దగ్గరపడుతోంది. శుక్రవారం ( మే 2) అమరావతి పునఃప్రారంభోత్సవం జరగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది. ఇందుకోసం అతిథులను ఏపీ ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. ఈ క్రమంలోనే అమరావతి ఆహ్వాన పత్రిక సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆహ్వాన పత్రికలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పేర్లు మాత్రమే ఉండటంతో జనసైనికులు మండిపడ్డారు. తమ అధినేతకు గౌరవం ఇవ్వాలంటూ సోషల్ మీడియాను హోరెత్తించారు. ఈ క్రమంలోనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరును అమరావతి ఆహ్వాన పత్రికలో చేర్చుతూ మార్పులు చేశారు.

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేరు లేదంటూ పెద్ద ఎత్తున చర్చ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మే రెండో తేదీన ప్రధానమంత్రి మోదీ అమరావతికి రానున్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతి పునఃప్రారంభోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో అమరావతి పునఃప్రారంభోత్సవాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకు అనుగుణంగా భారీగా ఏర్పాట్లు చేస్తోంది. భారీ బహిరంగ సభ కూడా నిర్వహిస్తున్నారు. ఇక అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన రైతులను వారి ఇళ్లకు వెళ్లి.. బొట్టు పెట్టి మరీ అమరావతి ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్నారు. అయితే ప్రారంభోత్సవం నేపథ్యంలో అమరావతి పునఃప్రారంభోత్సవం ఆహ్వాన పత్రిక ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

అమరావతి పునఃప్రారంభంతో ఆంధ్రప్రదేశ్ దశ, దిశ మారుతుందనేలా ఆహ్వాన పత్రికను రూపొందించారు. ఆహ్వాన పత్రిక మీద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్లు ఉంచారు. అలాగే అమరావతి స్థూపం, అమరావతి నగరానికి సంబంధించిన ఊహా చిత్రం ఉంది. అయితే ఈ ఆహ్వాన పత్రికలో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేరు లేదంటూ పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ముఖ్యంగా జనసైనికులు సోషల్ మీడియా వేదికగా అమరావతి ఆహ్వాన పత్రికపై తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ పేరు లేకుండా అమరావతి ఆహ్వాన పత్రిక ఉండటం ఏమిటంటూ మండిపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ అధినేతకు తగిన గౌరవం ఇవ్వాలంటూ జనసైనికులు మండిపడ్డారు. అమరావతి రాజధాని కోసం, అమరావతి రైతుల కోసం నిలబడిన తమ అధినేతకు గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ నేపథ్యంలో ఈ వివాదానికి ముగింపు పలికేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆ మేరకు అమరావతి ఆహ్వాన పత్రికలో మార్పులు చేర్చారు. కొత్తగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరును అమరావతి ఆహ్వాన పత్రికలో చేర్చారు. పైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరు, ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరుతో పాటుగా.. దిగువన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరును చేర్చారు. ఇక ఈ ఆహ్వాన పత్రికలను అందించి అతిథులను, రాజకీయ ముఖ్యులను అమరావతి పునఃప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా రేపు సాయంత్రం ఈ కార్యక్రమం జరగనుంది. మధ్యాహ్నం మూడు గంటల 20 నిమిషాలకు ప్రధాని మోదీ అమరావతి చేరుకుంటారు. సుమారుగా గంటా 20 నిమిషాల పాటు ప్రధాని అమరావతిలో ఉంటారని తెలిసింది. ఈ సందర్భంగా పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం తిరిగి ఢిల్లీ బయల్దేరి వెళ్లనున్నారు.

## వేయి కిలోల స్టీల్‌తో అమరావతి అక్షర రూపం..

## ఫైబర్‌గ్లాస్‌తో మోదీ విగ్రహం..




అమరావతి: అమరావతి పునఃప్రారంభానికి సర్వం సిద్ధమైంది. ప్రధాని నరేంద్ర మోదీ మే రెండో తేదీన పనులను పునఃప్రారంభిస్తారు. అమరావతి పునరుజ్జీవానికి గుర్తుగా భారీ అక్షర రూపం, విగ్రహాలు సిద్ధమయ్యాయి. తెనాలికి చెందిన శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర ఈ కళాఖండాలను రూపొందించారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పేర్లతో పాటు బుద్ధుడు, మేక్ ఇన్ ఇండియా సింహం, ఎన్టీఆర్ విగ్రహాలు కొలువుదీరనున్నాయి. ప్రధానమంత్రి మోదీ సభ వద్ద వీటిని ఏర్పాటు చేయనున్నారు.

అమరావతి పునఃప్రారంభం కార్యక్రమానికి అంతా సిద్ధమైంది. మే రెండో తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో అమరావతి పునరుజ్జీవాన్ని ప్రతిబింబించేలా భారీ అక్షర రూపం, విగ్రహాలు సిద్ధమయ్యాయి. అమరావతిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభ వద్ద వీటిని ప్రదర్శించనున్నారు. అమరావతి అక్షర రూపాన్ని, ఇతర విగ్రహాలను తెనాలికి చెందిన కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర అనే శిల్పులు రూపొందించారు. ఓ వైపు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్లు, మరో వైపు గౌతమ బుద్ధుడు, మేక్ ఇన్ ఇండియా సింహం విగ్రహాలతో పాటుగా, ఎన్టీఆర్ విగ్రహాలను ఉంచారు.

ఈ కళాఖండం తయారీ కోసం ఇనుప స్క్రాప్, స్టెయిన్‌లెస్ స్టీల్, ఫైబర్‌గ్లాస్ ఉపయోగించారు. ఈ చిహ్నం ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వం , రాజకీయ ప్రయాణాన్ని తెలియజేస్తుందని శిల్పులు చెప్తున్నారు. కాటూరి వెంకటేశ్వరరావుతో పాటు ఆయన తనయుడు రవిచంద్ర ఈ విగ్రహం తయారీలో పాలుపంచుకున్నారు. గౌతమ బుద్ధుడి విగ్రహంతో పాటుగా, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహాల కోసం 1.5 టన్నుల ఇనుప స్క్రాప్ ఉపయోగించారు. అలాగే అమరావతి అక్షరాల కోసం 1,000 కిలోలు , 'మేక్ ఇన్ ఇండియా' సింహానికి 100 కిలోల స్టెయిన్‌లెస్ స్టీల్ ఉపయోగించినట్లు శిల్పులు తెలిపారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విగ్రహం కోసం ఫైబర్ గ్లాస్ ఉపయోగించినట్లు వివరించారు. కాటూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 30 మంది శిల్పులు 20 రోజుల పాటు శ్రమించి దీనిని తయారు చేశారు.

మరోవైపు అమరావతిలో ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. అమరావతి పునఃప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయినట్లు మంత్రులు తెలిపారు. అమరావతి ప్రారంభోత్సవం ఏర్పాట్లను మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర గురువారం పరిశీలించారు. అనంతరం మాట్లాడిన మంత్రులు.. శుక్రవారం మధ్యాహ్నం 3.20 గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ అమరావతికి చేరుకుంటారని తెలిపారు. మరోవైపు అమరావతి పునఃప్రారంభోత్సవం కోసం సభా ప్రాంగణం పూర్తి అయ్యింది. పార్కింగ్ ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ప్రధాని మోదీ సభకు ఐదు లక్షల నుంచి ఆరు లక్షల మంది వరకూ వస్తారని అంచనా. ఈ నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## ఐదేళ్లుగా ట్రాన్స్‌జెండర్‌తో ప్రేమ..



కర్నూలు: కర్నూలులో ఒక ట్రాన్స్‌జెండర్ యువతి తనను ప్రేమించి పెళ్లి చేసుకున్న వ్యక్తి మోసం చేశాడని ఆరోపిస్తూ అతని ఇంటి ముందు నిరసనకు దిగింది. ఐదేళ్ల ప్రేమ, పెళ్లి తర్వాత గణేష్ వేరే పెళ్లి చేసుకోవడంతో ట్రాన్స్ జెండర్ మోసపోయానని వాపోయింది. డబ్బులు తీసుకుని.. చంపేస్తామని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేసింది. న్యాయం కోసం ఆమె డిమాండ్ చేస్తోంది. ఈ ఘటన ట్రాన్స్‌జెండర్ల పట్ల సమాజంలో నెలకొన్న వివక్ష , మోసాలను మరోసారి తెరపైకి తెచ్చింది. చట్టపరంగా వివాహాలు చేసుకున్నప్పటికీ.. ఇలాంటి మోసాలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

ప్రేమించి పెళ్లి చేసుకున్న వ్యక్తి మోసం చేయడంతో.. హైదరాబాద్‌కు చెందిన ట్రాన్స్‌జెండర్ యువతి తన స్నేహితులతో కలిసి తన భర్త ఇంటి ఎదుట నిరసనకు దిగింది. ఈ ఘటన కర్నూల్ జిల్లాలో చోటు చేసుకోగా.. ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. ఐదు సంవత్సరాల క్రితం కర్నూల్ జిల్లాకు చెందిన గణేష్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారడంతో ఇద్దరూ కొంత కాలం పాటు గాఢంగా ప్రేమించుకున్నారు. ఆ తర్వాత అతడు మంత్రాలయంలో తనను వివాహం చేసుకున్నాడని చెప్పింది.

అంతేకాకుండా.. తన తల్లిదండ్రులను ఒప్పించి ఇంటికి తీసుకువెళ్తానని నమ్మించాడని తెలిపింది. ప్రేమలో ఉన్న సమయంలో గణేష్ తన వద్ద నుండి లక్షా యాభై వేల రూపాయలు తీసుకున్నాడని.. అతనికి ల్యాప్‌టాప్, ఐఫోన్ కూడా కొనిచ్చానని ఆమె ఆరోపించింది. గణేష్ మాయమాటలు చెప్పి తనను ప్రేమ పేరుతో వలలో వేసుకున్నాడని ట్రాన్స్‌జెండర్ కన్నీటి పర్యంతమైంది. తాను ట్రాన్స్‌జెండర్ అని.. పిల్లలు పుట్టరని స్పష్టంగా చెప్పినప్పటికీ.. గణేష్ పెళ్లి చేసుకుంటానని నమ్మించి చివరికి మోసం చేశాడని ఆమె వాపోయింది. వారి వివాహం 2024 జూన్‌లో జరిగిందని చెప్పుకొచ్చింది.

గణేష్ తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పడానికి ప్రయత్నించగా.. వారు చంపేస్తామని బెదిరించారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. గణేష్‌తో తాను హైదరాబాద్‌లో కలిసి జీవించానని.. ఆ తర్వాత ఆమె వద్ద నుండి వెళ్ళిన తర్వాత గణేష్‌కు వేరే పెళ్లి చేసినట్లు తనకు తెలిసిందని ఆమె తెలిపింది. ఇప్పుడు గణేష్ తనను మోసం చేశాడని.. తాను అతనికి ఇచ్చిన డబ్బు తిరిగి కావాలని డిమాండ్ చేస్తోంది. న్యాయం కోసం ఆమె తన స్నేహితులతో కలిసి గణేష్ ఇంటి ముందు నిరసన తెలుపుతోంది. ఈ ఘటన ట్రాన్స్‌జెండర్ల పట్ల సమాజంలో నెలకొన్న వివక్ష , మోసాలను మరోసారి తెరపైకి తెచ్చింది. చట్టపరంగా వివాహాలు చేసుకున్నప్పటికీ.. ఇలాంటి మోసాలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ట్రాన్స్‌జెండర్ల హక్కుల కోసం పోరాడుతున్న సంఘాలు ఈ ఘటనపై తీవ్రంగా స్పందించాయి. ఈ తరహా మోసాలు కేవలం వ్యక్తిగత విషాదాలే కాకుండా.. ట్రాన్స్‌జెండర్ల సామాజిక స్థితిపై కూడా ప్రభావం చూపుతాయి. ప్రేమ, బంధాల విషయంలో వారు మరింత అభద్రతా భావానికి గురయ్యే అవకాశం ఉంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడటానికి సమాజంలో అవగాహన పెంచడం.. చట్టపరమైన రక్షణ కల్పించడం చాలా అవసరం. ప్రస్తుతం.. భారతదేశంలో ట్రాన్స్‌జెండర్ల వివాహాలకు సంబంధించి ప్రత్యేక చట్టాలు లేవు. ఇలా మోసా లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం కష్టమవుతోంది. ట్రాన్స్‌జెండర్ల హక్కులను పరిరక్షించడానికి వారికి న్యాయం జరిగేలా చూడటానికి సమగ్రమైన చట్టాలు రూపొందించాల్సిన అవసరం ఉంది.

## పాకిస్థానీ మహిళలు.. నగరంలోనే ఉండొచ్చు..

కాకినాడ: జమ్మూకాశ్మీర్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ జాతీయులు దేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశించింది.కాకినాడలో ఇద్దరు పాకిస్థాన్ మహిళలు ఎల్‌టీవీతో ఉంటున్నారు. భారత్, పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో కాకినాడ తీరంలో భద్రత కట్టుదిట్టం చేశారు.

జమ్మూకాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్ జాతీయులు భారత్ విడిచి వెళ్లాలని ఆదేశించింది.. గత నెల 29తో ఆ గడువు ముగిసింది. ఈ క్రమంలో నిఘా వర్గాలు దేశంలో ఎక్కడెక్కడ పాకిస్థాన్ పౌరులు ఉన్నారో ఆరా తీశారు.. అయితే ఏపీలో కూడా పాకిస్థానీయులు ఉన్నారని పోలీసులు గుర్తించారు. అన్నమయ్య జిల్లాలో ఐదుగురు.. విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాల్లో ఇద్దరు చొప్పున ఉన్నారు. కృష్ణా, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, కడప, రాజమహేంద్రవరంలో ఒక్కొక్కరు ఉన్నట్లు తేలింది. అయితే వీరి వీసాలను పరిశీలించిన అధికారులు కొందరికి లాంగ్ టర్మ్ వీసాలు ఉన్నవారు ఇక్కడే ఉండేందుకు అనుమతించారు. ఈ క్రమంలో కాకినాడ నగరంలో ఇద్దరు పాకిస్థాన్ మహిళలు ఉన్నట్లు గుర్తించారు. వీరికి భారత ప్రభుత్వం నుంచి దీర్ఘకాలిక వీసా (ఎల్‌టీవీ) ఉన్నట్లు తెలిసింది. వైద్య, లాంగ్‌టర్మ్, డిప్లొమాటిక్ వీసాలు ఉన్నవారికి మినహాయింపు ఉంది. దీంతో పోలీసులు వారి వివరాలను ఉన్నతాధికారులకు పంపించారు. ప్రస్తుతం వారు కాకినాడలోనే ఉంటున్నారని.. ఎల్‌టీవీ ఉండటంతో వారిని దేశం విడిచి వెళ్లాలని ఆదేశించలేదని పోలీసులు తెలిపారు. అలాగే భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులతో కాకినాడ తీరంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. నేవీ, కోస్ట్‌గార్డ్, కస్టమ్స్ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. పాకిస్థాన్ నుంచి ఓడలు పోర్టులకు వచ్చినా, ఇతర నౌకల్లో పాకిస్తాన్ సిబ్బంది ఉన్నా షిప్పింగ్ డైరెక్టర్ జనరల్‌కు సమాచారం ఇవ్వాలని ఏపీ మారిటైం బోర్డు యంత్రాంగానికి, ప్రైవేటు పోర్టుల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, చైనా నుంచి వచ్చే నౌకలపైనా నిఘా ఉంచాలని ఆదేశించారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆధ్వర్యంలో పోలీసులు, బలగాలు తీర ప్రాంతంలో తనిఖీలు చేస్తున్నారు. కాకినాడ యాంకరేజి పోర్టు, డీప్ వాటర్ పోర్టు, రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, లాడ్జీలు ఇతర ప్రాంతాల్లో కూడా తనిఖీలు కొనసాగుతున్నాయి. కాకినాడ జిల్లా మాత్రమే కాదు.. మిగిలిన చోట్ల కూడా తీర ప్రాంతంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

## వైఎస్ జగన్‌కు ఏపీ ప్రభుత్వం ఆహ్వానం..



ఆంధ్రప్రదేశ్: రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఈ వేడుకకు వైఎస్ జగన్‌ను కూడా ఆహ్వానించారు. రాజకీయ వర్గాల్లో దీనిపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభోత్సవానికి రంగం సిద్ధమైంది. శుక్రవారం జరిగే ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు ప్రభుత్వం అందరికి ఆహ్వాన పత్రికలు పంపి ఆహ్వానిస్తోంది. ఈ క్రమంలో అమరావతి పునర్ని ర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి కూడా కూటమి ప్రభుత్వం ఆహ్వానం పంపింది. మే 2న ప్రధాని చేతుల మీదుగా జరిగే కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ.. ఆహ్వానపత్రికను అసిస్టెంట్ ప్రొటోకాల్ అధికారి తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసానికి వెళ్లి అందజేశారు. వాస్తవానికి ప్రభుత్వం తరపున అసిస్టెంట్ ప్రోటోకాల్ అధికారి బుధవారం సాయంత్రం తాడేపల్లిలోని వైఎస్ జగన్ ఇంటి దగ్గరకు వెళ్లారు. కానీ ఆ సమయంలో జగన్ అందుబాటులో లేకపోవడంతో.. ఆయన పీఏ కే నాగేశ్వరరెడ్డికి ఆహ్వాన పత్రికను ప్రోటోకాల్ అధికారులు అందించారు. గతంలో కూడా అమరావతి ప్రారంభోత్సవానికి చంద్రబాబు ప్రభుత్వం ఆహ్వానం పంపించినా సరే అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్ మాత్రం రాలేదు. మరి జగన్ శుక్రవారం అమరావతిలో జరిగే కార్యక్రమానికి హాజరవుతారా, లేదా అన్నది అనే విషయం ఆసక్తికరంగా మారింది. ఇలాంటి సమయంలో వైఎస్ జగన్ అమరావతి కార్యక్రమానికి హాజరుకాకపోవచ్చనే టాక్ వినిపిస్తోంది. అమరావతి పనుల పునఃప్రారంభానికి వస్తున్న ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రంలో రూ. 1.07 లక్షల కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేయనున్నారు. అమరావతిలో రూ. 49,040 కోట్ల విలువైన పనులు, మిగిలిన డీఆర్‌డీవో, నేషనల్ హైవేలు, రైల్వే ఇతర త్రా కలిపి రూ. 57,962 కోట్ల పనులకు శ్రీకారం చుడతారు. విశాఖలోని మధురవాడలో పీఎం ఏక్తామాల్.. ఓ రైల్ ఓవర్ రైల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. రెండు రైల్వే లైన్లను జాతికి అంకితం చేయనున్నారు. ప్రధాని మోదీ రూ.6,856 కోట్ల విలువైన నేషనల్ హైవేలకు శంకుస్థాపనలతో పాటు పనులు పూర్తైనవాటిని జాతికి అంకితం చేస్తారు. రూ.3,176 కోట్ల మేర ఆరు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు.. ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన రూ.3,680 కోట్ల మేర ఏడు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు.

## సింహాచలం ప్రమాద ఘటన..

సింహాచలం: సింహాచలం ఆలయంలో చందనోత్సవం రోజున గోడ కూలి ఏడుగురు చనిపోయిన సంగతి తెలిసిందే. చందనోత్సవం సందర్భంగా సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం చేసుకుందామని వచ్చిన భక్తులు.. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. అప్పన్న నిజరూప దర్శనం రోజున తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన మృతుల కుటుంబాల్లో తీవ్ర వేదనను మిగిల్చింది. రాష్ట్రం మొత్తాన్ని షాక్‌కు గురిచేసింది. సింహాచలం ప్రమాద ఘటనపై ప్రభుత్వం కూడా విచారణ కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ ప్రమాదానికి కారణాలు ఏమిటనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిటీ ముందు కాంట్రాక్టర్ లక్ష్మణరావు షాకింగ్ విషయాలు వెల్లడించారు. అయితే లక్ష్మణరావు కాంట్రాక్టర్‌గా నిర్మించిన గోడ కూలి ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు భక్తులు చనిపోయారు. అయితే చందనోత్సవానికి సమయం చాలా తక్కువగా ఉందని.. తాను గోడ కట్టనని చెప్పానని కాంట్రాక్టర్ లక్ష్మణరావు చెప్తున్నారు. అయినా కూడా అధికారులు బలవంతంగా ఆ గోడను కట్టించారని విచారణ కమిటీ సభ్యులకు తెలియజేశారు. సింహాచలం దేవస్థానం, పర్యాటక శాఖ అధికారులు బలవంతంగా గోడ కట్టించారని కాంట్రాక్టర్ లక్ష్మణరావు తెలిపారు. 6 రోజుల వ్యవధిలో గోడ కట్టడం సాధ్యం కాదని ముందే చెప్పానని.. అధికారుల బలవంతంతో చందనోత్సవానికి కేవలం నాలుగు రోజుల ముందే గోడ పనులు మొదలు పెట్టినట్లు వివరించారు. తాత్కాలిక గోడ అని చెప్పడంతోనే గోడ పనులు చేపట్టినట్లు కాంట్రాక్టర్ కమిటీ అధికారుల ముందు తన వాదన వినిపించారు. మరోవైపు గోడ కట్టే సమయంలో ఇంజినీర్ లేరని కాంట్రాక్టర్ చెప్పగా, ఇంజనీర్ అక్కడే ఉన్నట్లు అధికారులు తెలిపారు. దీంతో విచారణ కమిటీ అధికారులు అయోమయంలో పడినట్లు తెలిసింది.



సింహాచలం చందనోత్సవం సందర్భంగా రూ.300 టికెట్ కౌంటర్ క్యూలైన్ వద్ద ఉన్న గోడ కూలిపోవటంతో ఈ ప్రమాదం జరిగింది. మంగళవారం తెల్లవారుజామున 2-3 గంటల ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో విశాఖపట్నం మధురవాడ సమీపంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు చనిపోయారు. మృతుల్లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు కూడా ఉన్నారు. అయితే ఈ గోడను నాసిరకంగా నిర్మించడం వలనే ప్రమాదం జరిగిందని ఆరోపణలు వచ్చాయి.. ఈ నేపథ్యంలో సింహాచలం ప్రమాద ఘటనపై విచారణకు ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. మూడు రోజుల్లోగా ప్రాథమిక నివేదిక సమర్పించాలని ఆదేశించింది.




# పబ్లిసిటీ గురించి అసలు పట్టించుకోను: వెంకటేశ్



రజనీకాంత్‌తో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు స్టార్ హీరో వెంకటేశ్. ఓ తమిళ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఆధ్యాత్మిక ప్రయాణం గురించి చెప్పారు. అలాగే తాను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు రజనీకాంత్ ఓ సలహా ఇచ్చారని అప్పటినుంచి ఇప్పటివరకూ ఆ సలహానే పాటిస్తున్నానన్నారు.

"రజనీకాంత్‌కు, నాకు ఇద్దరికీ ఆధ్యాత్మిక భావాలు ఎక్కువ. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. మా నాన్నతో కలిసి ఆయన వర్క్ చేశారు. నేను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఒక మాట చెప్పారు. సినిమా రిలీజ్ సమయంలో బ్యానర్లు కట్టారా? పోస్టర్‌లలో మన ముఖం బాగా కనిపిస్తుందా? మ్యాగజైన్ ఫ్రంట్ పేజ్‌లో మన ఫొటో వేశారా? ఇలాంటి వాటి గురించి ఆలోచించొద్దన్నారు. మన పని మనం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు. అప్పటినుంచి ఇప్పటివరకూ అదే సలహాను పాటిస్తున్నాను. పబ్లిసిటీ గురించి పట్టించుకోను. దేని గురించి ఎక్కువగా ఆలోచించను" అని వెంకటేశ్ చెప్పారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో వెంకటేశ్ తనకు అరుణాచలం అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. రమణ మహర్షిని ఆరాధిస్తానని తెలిపారు. చిన్నప్పటినుంచి ఆధ్యాత్మిక భావాలు ఎక్కువేనని చెప్పారు. దేవుడంటే భయం ఎక్కువని.. భగవంతుడికి సంబంధించిన ఎన్నో పుస్తకాలు చదివినట్లు తెలిపారు. 'ఘర్షణ' సమయంలో తాను ప్రయాణిస్తున్న పడవ మునిగిపోయిందని దేవుడి దయతోనే ఎలాంటి ప్రమాదం జరగకుండా బయటపడినట్లు చెప్పారు.

# నటిగా కంటే నిర్మాతగానే ఎక్కువ నేర్చుకున్నా

నటిగా వైవిధ్యమైన పాత్రలతో అలరించిన సమంత నిర్మాతగానూ తొలి అడుగు వేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన తొలి సినిమా 'శుభం' మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. నటిగా కంటే నిర్మాతగానే ఎక్కువ విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. రిస్క్ తీసుకుంటేనే జీవితంలో ముందుకు సాగుతామన్నారు. "రిస్క్ తీసుకోకుండా అభివృద్ధిని ఆశించలేం. నాకు సవాళ్లను ఎదుర్కోవడం ఇష్టం. ఎన్నోసార్లు రిస్క్ తీసుకున్నాను. 15 సంవత్సరాల నా కెరీర్‌లో కథల గురించి తెలుసుకున్నాను. ఆ అనుభవంతోనే నిర్మాతగా మారాను. నాకు మంచి టీమ్ దొరికింది. సినిమాలో భాగమైనప్పుడు నటిగా కంటే నిర్మాతగా ఎక్కువ బాధ్యతలు ఉంటాయని అర్థమైంది. ఎన్నో విషయాలను పరిశీలించాలి. నేను ఈ సినిమా షూటింగ్ సమయంలో ప్రొడ్యూసర్‌గా ఎన్నో విషయాల గురించి సమగ్రంగా తెలుసుకున్నాను. ఇంకా తెలుసుకోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని భావిస్తున్నాను. ఒకే రకమైన చిత్రాలకు పరిమితం కావాలని నేను అనుకోవడం లేదు. ఎన్నో కథలు వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక మహిళగా నాకు ఎలాంటి చిత్రాలు నచ్చుతాయో అలాంటి వాటిని నిర్మించాలని భావిస్తున్నా. రొటీన్‌కు భిన్నమైన కథలను రూపొందిస్తాను" అని తెలిపారు. 'శుభం' సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్మకం ఉందన్నారు.





# రజనీకాంత్ 'జైలర్2'లో బాలకృష్ణ?

రజనీకాంత్, బాలకృష్ణ కలిసి తెరపై సందడి చేయబోతున్నారా? అంటే కోలీవుడ్ వర్గాలు అవుననే అంటున్నాయి. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్2'. ఇటీవల ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైంది. ఇందులో ఓ కీలక పాత్ర కోసం నందమూరి బాలకృష్ణను చిత్ర బృందం సంప్రదించిందట. అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు తమిళ చిత్ర వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు.

రజనీ-నెల్సన్ కాంబినేషన్‌లో వచ్చిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'జైలర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. నెల్సన్ టేకింగ్, ఎలివేషన్స్‌కు తోడు రజనీకాంత్ స్టైలిష్ నటన సినిమాకు అదనపు బలాన్ని ఇచ్చింది. ఆ మూవీ కొనసాగింపుగా 'జైలర్2' రూపొందుతోంది. తొలి భాగంలో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్ వంటి నటీనటులు సినిమాను మలుపుతిప్పే అతిథి పాత్రల్లో మెరిశారు. ఇప్పుడు అలాంటి పాత్రనే బాలకృష్ణ పోషించబోతున్నారని టాక్.

# శర్వానంద్.. కొత్త సినిమా టైటిల్ 'భోగి'



శర్వానంద్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రానికి 'భోగి' అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు తెలుపుతూ ఓ వీడియోను పంచుకుంది. దీన్ని షేర్ చేసిన సంపత్ నంది.. "ప్రతి రక్తపు చుక్కకు ఒక కారణం ఉంటుంది. ప్రతి పండగకు ఓ ప్రయోజనం ఉంటుంది" అని పేర్కొన్నారు. ఈ చిత్రంలో శర్వానంద్ సరసన అనుపమ పరమేశ్వరన్ నటించనున్నారు. దీని షూటింగ్ కూడా ప్రారంభమైదని మూవీ టీమ్ వెల్లడించింది.

# అజిత్‌కు గాయం.. ఆస్పత్రిలో చేరిక



ప్రముఖ నటుడు అజిత్ చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాలికి స్వల్ప గాయమైందని, ప్రమాదమేమీ లేదని వైద్యులు వెల్లడించినట్టు నటుడి టీమ్ జాతీయ మీడియాకు తెలిపింది. సాయంత్రం డిశ్చార్జ్ అయ్యే అవకాశాలున్నాయని పేర్కొంది. అజిత్ ఆరోగ్యంపై ఆందోళన వద్దని అభిమానులకు సూచించింది. పద్మభూషణ్ అవార్డు స్వీకరణ అనంతరం అజిత్ కుటుంబం దిల్లీ నుంచి చెన్నై ఎయిర్‌పోర్టుకు మంగళవారం రాత్రి చేరుకుంది. ఆ సమయంలోనే భారీ సంఖ్యలో అభిమానులు నటుడివైపు దూసుకురావడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలోనే అజిత్ కాలికి స్వల్ప గాయమైనట్టు టీమ్ వివరించింది.

# లైక్స్ కోసం ఏదైనా రాసేస్తారు.. మౌనీరాయ్

ఇటీవల తన కొత్త సినిమా ప్రచారంలో భాగంగా జరిగిన ఈవెంట్‌లో నటి మౌనీరాయ్ న్యూలుక్‌లో కనిపించారు. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమె అందం కోసం శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రచారం జరిగింది. ఈ లుక్‌లో కొన్ని ఏఐ వీడియోలను కూడా క్రియేట్ చేసి షేర్ చేశారు. తాజాగా దీనిపై మౌనీరాయ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇలాంటివి ప్రచారం చేసేవారిని చూస్తే జాలి వేస్తుందన్నారు.

"నా లుక్‌పై వచ్చిన ఎన్నో ఏఐ వీడియోలు చూశాను. అవి భయంకరంగా ఉన్నాయి. నా ముఖాన్ని వేరొకరి శరీరానికి అతికించారు. ఆ వీడియోలు చూడడానికి కూడా చాలా అసహ్యంగా ఉన్నాయి. ఇలాంటివి క్రియేట్ చేయడం వల్ల వారికి ఎలాంటి ఆనందం వస్తుందో నాకు ఇప్పటికీ అర్థం కాదు. వారి లక్ష్యం ఏమిటనేది తెలియదు.

ఇలాంటివారు ఎవరిలోనూ మంచిని చూడలేరు. నేను సోషల్ మీడియాను ఉపయోగించడం ప్రారంభించిన తొలినాళ్లలో నెగెటివ్ కామెంట్స్ చేసేవారి ప్రొఫైల్ ఓపెన్ చేసి వారి గురించి తెలుసుకొని బ్లాక్ చేసేదాన్ని. ఇప్పుడు ఇలాంటి వారిని చూస్తే జాలి వేస్తోంది. వారికి సరైన బుద్ధిని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తాను. వారి లైక్‌ల కోసం సెలబ్రిటీలపై చెత్త సమాచారమంతా రాస్తారు" అని అసహనం వ్యక్తం చేశారు.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,